REGD. NO. A. 40 | విడి ప్రతి 0-20 న. పై | శుక్రవారం 22-7-60

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 32 * సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి * సంచిక 30

## ప్రపంచంలో ప్రప్రథమంగా ప్రధానియైన ప్రమద: లంక మాజీ ప్రధాని బండారునాయకే సతీమణి

సింహళ ప్రధాని బండారు నాయకే హత్యానంతరం రెండవసారిగా 20 తేదీ జరిగిన ఎన్నికలలో బండారునాయకే సతీమణి శ్రీమతి సిరిమావో పార్టీ శ్రీలంక స్వతంత్రపక్షం మెజారిటీపొందింది. ప్రధానిగా ఆమె ప్రమాణస్వీకారంచేసింది. ప్రపంచంలో ప్రప్రథమంగా ఒక దేశానికి ప్రధానియైన ప్రమద శ్రీమతి సిరిమావో. ఈమె వయస్సు 45 సంవత్సరాలు. దేశ, విదేశాంగ విధానాలలో తన భర్త అనుసరించిన మార్గాననే తాను పయనించగలనని ప్రకటించింది ఆమె. భారతదేశంపట్ల, ప్రధాని శ్రీ నెహ్రూపట్ల అత్యంత గౌరవాభిమానములు గలవారు బండారునాయకే కుటుంబీకులు. శ్రీమతి సిరిమావో ప్రధానిత్వం లంకకు స్థిరమైన ప్రభుత్వాన్నిచ్చి, సిరి చేకూర్చగలదని ఆశింపబడుతున్నది.




## ● ప్రభుత్వోద్యోగుల సమ్మెలో శల్యసారథ్యం!
## ● ఎన్నికలసంఘం ఎన్నిక రద్దు వ్యవహారం
## ● రాజు-రెడ్డి వివాదం సమసిపోకుంటే ఆంధ్రలో కాంగ్రెస్ భవిష్యత్తు అంధకారమే!

కేంద్రప్రభుత్వోద్యోగుల సమ్మె ముగిసిపోయింది. అది ఆ విధంగా విఫలమౌతుందని అందరూ ఆశించారు. [illegible] ప్రభుత్వమే గాదు, సమ్మెను బలపరచిన ఒకవర్గంగూడా ఆశించింది. [illegible] సమ్మె విజయవంతం కావడంకంటే, విఫలం కావడమే కోరుకున్నది. [illegible] విఫలమే కాబట్టి, ఆదృష్టితో దానికి సంతోషించవలసి వుంటుంది.

కాని దీనివెనుక రాజకీయాలు అందరూ - ముఖ్యంగా రాజకీయపార్టీ, కార్మికుల మాటలను [illegible] ప్రభుత్వోద్యోగులు, కార్మికవర్గాలు దీనిని ముఖ్యంగా గమనించవలసి వుంటుంది.

ఈ సమ్మె [illegible] దఫా ప్రజాసోషలిస్టుల చేతికిపోయింది. [illegible] కమ్యూనిస్టులుగూడా బలపరచారు. కాని సమ్మెను వీరు బలపరచడం శల్యసారథ్యం వలె జరిగింది. [illegible] సోషలిస్టులది కాబట్టి, అది విజయవంతం [illegible] వారి అంతరంగికోద్దేశ్యం. అది విఫలమైనపుడు, [illegible] కార్మికవర్గాలలో బలంకుబడిగల ప్రజాసోషలిస్టుల బలం తగ్గి ఆ వర్గాలలో నశిస్తుంది; [illegible] దెబ్బతింటుంది; ప్రజాసోషలిస్టుల నాయకత్వం ఆధారపడదగినది కాదని రుజువవుతుంది; అప్పుడు కార్మికరంగంలో [illegible] నాయకత్వం లభిస్తుంది — యీ దురుద్దేశ్యంతో, దుష్టంతతో కమ్యూనిస్టులు సమ్మెను బహిరంగంగా బలపరచారు; అంతరంగికంగా దాని విఫలతను కోరుకున్నారు; దానికొరకు కృషిచేశారు. సమ్మె విజయవంతమైవుంటేమాత్రం, [illegible] కాంగ్రెసు జయప్రకాశ్ పుండును.

కమ్యూనిస్టులకు దేశశ్రేయస్సు, ప్రజలసంక్షేమం, శ్రామికవర్గాలవున్నతి అవసరం లేదు. రాజకీయంగా తమకు ప్రాబల్యం కావాలె. దానికొరకు ఏ ద్రోహానికైనా తలపడుతారు; ఏ ఘోరకృత్యానికైనా తెస్తారు, పార్టీకొరకు దేశాన్ని, ప్రజలను బలిపెట్టుటకు గూడా వారు వెనుదీయరు. ఇదికమ్యూనిస్టుపార్టీ విధానం. అలాకాకుంటే వారు సమ్మెవద్దని సలహా యిచ్చివుండేవారు; అది విఫలమౌతుందని అభిప్రాయం వెలిబుచ్చివుండేవారు; అప్పటికీ వినకుండా ప్రభుత్వోద్యోగులు సమ్మెకే పూనుకొనివుంటే, దానితో వారు సహకరించేవారుకాదు. కాని వారిఆశయం ప్రభుత్వోద్యోగులకు లాభం చేకూర్చడంగాదు. వారికి తీరనిఅపకారం జరిగినాసరే, ప్రభుత్వానికి చిక్కులు కల్గించడం, రాజకీయప్రత్యర్థులను కకావికలం గావించడం. ప్రభుత్వోద్యోగులను బలిచేసైనా తమ రాజకీయస్వార్థాన్ని సాధించుకొనుటకు వీరు పూనుకున్నారంటే, యికవీరు ఏ అకృత్యానికి పూనుకోకుండా వుంటారు? కమ్యూనిస్టుల యీద్రోహచింతన, యీనగ్నరూపాన్ని శ్రామికవర్గాలు, ముఖ్యంగా ప్రభుత్వోద్యోగులు గమనించగలిగితే, యికముందైనా వారు వీరివలయంలో చిక్కుకోకుండా వుంటారు.

కమ్యూనిస్టుల యీ శల్యసారథ్యాన్ని, ద్రోహచింతను గమనించే శ్రీ అశోక్ మెహతా సమ్మెను నిరుపయోగమని [illegible] సడిపిటీలోనుంచే కమ్యూనిస్టులకిత్వం ప్రజాసోషలిస్టులకు అనర్హమైన కేసవ్యం. కాని రాజకీయ బలంకుబడివున్న వుదారా, ఇలాంటి పొరపాట్లను చారిత్రాత్మికంగా [illegible] ప్రజాసోషలిస్టు నాయకులు చెంపకేసుకొని, తమ నిజబలంకుబడిని తెలుసుకొని, కమ్యూనిస్టులతో చేతులుకలపడాన్ని మానుకొని, తమ భవిష్యత్తునుగూర్చి తేల్చుకోవడం అవసరం.

*

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికలసంఘానికి జరిగిన ఎన్నిక రద్దవుతుందా? ఇదివరలో యీ యెన్నిక రద్దయ్యే సూచనలున్నట్లు 'జమీన్ రైతు' హైదరాబాదు విశేషప్రతినిధి ఆధారంచేసి వ్యాఖ్యానించారు [illegible] అభిప్రాయమన్నారు. నిజమే, ఒకవర్గం — యిందులో రహస్యమేముంది, సంజీవరెడ్డిగారివర్గం — ఎన్నిక తప్పకపద్దవుతుందని ఆశిస్తున్నది. [illegible] ఆధారమున్నది. కాని సర్వసాధారణంగా [illegible] యిప్పటి చెప్పేవారు కలరు, అస్సాంలోనంతవంటి సమస్యలకుతోడు, కాంగ్రెస్ హైకమాండు ఆంధ్రలో మరో సమస్యను సృష్టించుకుంటుందాఅని సందేహం వెలిబుచ్చడంతప్పు యెన్నిక రాదుఅని దృఢంగా చెప్పలేకున్నారు; ఎన్నిక తిరిగా వస్తుందనే దృష్టితో నే, [illegible] అందువల్ల యెన్నిక వస్తుందని ఆశ

—రవ 7-వ పేజీలో



ఈనెల 26 తేది బయలుదేరి రష్యా పర్యటనకు పోతున్న ఆంధ్ర వ్యవసాయమంత్రి శ్రీ సూకల రామచంద్రారెడ్డి

స్థాపితం : 1906. హెడాఫీసు : ఉడిపి (దక్షిణ యిండియా)

దీ కెనరా బ్యాంకింగ్ కార్పొరేషన్

లిమిటెడ్
(షెడ్యూల్డు బ్యాంకు)

ఆంధ్రప్రదేశ్‌లో మరి మూడు బ్రాంచీలు యీ క్రింది ప్రదేశములందు త్వరలో ప్రారంభించబడును

నంద్యాల, చీరాల, తాడిపత్రి

ఆంధ్రప్రదేశ్‌లో యిప్పటికే వున్న బ్రాంచీలు:-
చిత్తూరు, రాయదుర్గ, ఆదోని, హైదరాబాదు, సికిందరాబాదు, నెల్లూరు, కడప, ప్రొద్దుటూరు.

THE CANARA BANKING CORPORATION LIMITED.

... నిర్మల ...

| | | |
|---|---|---|
| స్పెషల్ కాఫీపొడి | పౌను 1-కి | రూ. 3—50 |
| ప్లాంటేషన్ కాఫీపొడి | .. | రూ. 3—25 |
| హోటల్ బ్లెండెడ్ | .. | రూ. 3—00 |
| స్పెషల్ వక్కపొడి | 1 వీశ | రూ. 13—00 |

వేయించిన కాఫీగింజలు - పచ్చి కాఫీగింజలు - అన్నిరకముల ఫ్యాన్సీ సామానులు - సరసమైన ధరలకు దొరకును.

* వ్యాపారస్తులకు మంచి కమిషన్ ఇవ్వబడును *

నిర్మల కాఫీ వర్క్సు
ట్రంకురోడ్డు ఫోన్ :: 280 నెల్లూరు

## నోటీసు

యింతవల్ల యావన్మందికి తెలియజేయడ మేమనగా:- నా అల్లుడు దేసి రెడ్డి శాలిరెడ్డి తనతండ్రి అన్నదమ్ములు తాను 21-1-1957 తేదిన పంచుకొని రిజిష్టరు పంపకము ద్వారా యె 7—93 ట్లు మాగాణి, మెట్టభూములు, యిండ్లు, ఖాళీస్థలములు పంపకము చేసుకొని యున్నారు. ఆ లో జాను కుటుంబ ఖాతాలను ఏమియున్నూ బాకీలులేవు. యితరుల దేసి రెడ్డి శాలిరెడ్డి దురఖర్చులకులోనై భూములయందు వచ్చు వరుంబడిని ఖర్చుచేయుచూ యితరుల వల్ల అప్పులు తెచ్చి దుర్వినియోగము చేయుచున్నట్లు తెలియుచున్నది. సదరు దేశి రెడ్డి శాలిరెడ్డికి మైనరుకొడుకులు (1) రఘురామిరెడ్డి పురుష చంద్రారెడ్డి (2) భాస్కరరెడ్డిగార్లను నష్టపరచవలయునను దురుద్దేశ్యంతో తన ఆస్తులను విక్రయించదలచినట్లు తెలియుచున్నది. అట్లు దేసిరెడ్డి శాలిరెడ్డి భూములను అమ్మటకుగాని. యితరులకు ఏదనైనా కొనుటకుగాని ఏలాటి హక్కులేదు. అట్లుకొన్నను వారి మైనరుకుమారుల ఆస్తిని బద్దగించజాలదు. అట్టి విక్రియములు చెల్లనేరవు.

—రాటి నరసింహారెడ్డి,
నెల్లూరు తల్లి.
గూడూరు తాలూకా, కొత్తపాలెంపోస్టు.

## రామచంద్రపురం డి. ము. కోర్టులో

O. S. 299 of 59. E. P. 72 of 60.

బోనగిరి నాగేశ్వరావు —D. H. R.
శ్రీశైలపు బ్రహ్మం —J. D. R.

పై సెంబరు డిక్రీబాకీక్రింద ప్రతివాది తా॥ యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని పై కోర్టువారు 9-8-60 తేదిన పగలు 11 గం॥ లగాయతు యేలము వేయుదురు. పాట షరతులు వాదివకీలు గారి వద్దను, యేలము కాల మందు పైకోర్టు నాజరుగారివద్దను దొరకును.

—: షెడ్యూలు :—

తూ. గో. జిల్లా మండపేట సబు డి. లో చేరిన ఏడిద గ్రామం తా॥ ప్రతివాదికి సంపూర్ణ హక్కు భుక్తములుగల జిరాయితీ పల్లం రిని జతా సర్వే నెం 198/6.C పూరా యె 1-31 సెంట్లలో [వు] వైపు యె 0-50 ట్లకు హద్దులు: [తూ] పాతరంగోడ్డు [ద] పంటబోది [వు] నంబూరి చంద్రరావు భూమి [ద] యీ సెంబరు మిగతాభూమి. యిందలి నానావిధ ఫల వృక్షములు, యీజిమెంటు హక్కులు సహా. తనఖా కు లోబడి సర్కారు పాట రూ. 1200/- లు.

— బి. వెంకటకృష్ణారావు - వాదివకీలు.

## గుత్తి డి. ము. కోర్టులో

O. S. 88 of 59. E. P. 667 of 59.

గుండా చిన్న వెంకయ్య, సాకిన - తిమ్మవచెర్ల } —వాది.
యిల్లూరు చిరింబరయ్య అండ్ బ్రదర్సు సాకిన - తిమ్మనచెర్ల —ప్రతివాదులు.

ప్రతివాదులయొక్క షెడ్యూలు దాఖలా యిల్లు 3-8-60 తేది పై కోర్టువారి యెదుట పగలు 11 గం॥కు వాది డిక్రీబాకీ వసూలుకు గాను యేలము వేయబడును.

— షెడ్యూలు —

అనంతపురం రి. డి. గుంతకల్లు సబ్ రి. డి. చేరిన గుంతకల్లుమున్సిపాలిటీ ఏరియా మెయిన్ రోడ్డు 14-వవార్డు, డోర్ నెం 14 రు గల యింటికి చెక్కుబంది:- [తూ] సందు [ప] మెయిన్ రోడ్డు [వు] రంపల లక్ష్మక్కయిల్లు [ద] రంగరాచారి యిల్లు. యీమధ్య పడమర తలవాకిలిగల యిల్లు [తూ-ప] 25 గజాలు [వు-ద] 4 గజాలుగల యిల్లు.

—కె. వి. రఘురామరావు-వాదిఅడ్వకేటు.

జమీన్‌రైతు
శ్రీ శార్వరి, ఆషాఢ బహుళ పంచమి
22-7-1960 - శుక్రవారం

# సమ్మె విరమణ

11 తేది అర్ధరాత్రి ప్రారంభమైన కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె, 16 తేది అర్ధ రాత్రికి ముందే బేషరతుగా విరమించ బడింది. వారంరోజులపాటు కుంటుపడిన ప్రభుత్వ కార్యకలాపాలు యథావిధిగా సాగిపోతున్నవి.

ఈ సమ్మె ప్రభుత్వోద్యోగులదికాదు: రాజకీయ నాయకులది. అందువల్ల సమ్మెలో పాల్గొన్నవారే కొద్దిమంది అయితే, అందులో నాయకుల నిర్బంధంమీద నిలచిన వారే బహుళ సంఖ్యాకులు. అందువల్ల అది విఫలంకాక తప్పలేదు. ఈ సమ్మె—ఉద్యోగులకు లాభాన్ని కూర్చలేదు; దానిని పురికొల్పినవారికి ప్రతిష్ఠను, రాజకీయ పలుకుబడిని చేకూర్చలేదు; ప్రభుత్వానికి అనవసర వ్యయప్రయాసలు, ప్రజలకు కొంత అసౌకర్యం మాత్రం కల్గించినది.

ప్రభుత్వోద్యోగులు కార్మికులుకారు. కార్మిక చట్టాలు వారికి వర్తించగూడదు. సమ్మె కార్మికుల ఆశయసాధనకు చరమాయుధం కావచ్చుగాని, ప్రభుత్వోద్యోగులకు ఆ ఆలోచనే వుండగూడదు. వారు అధిక వేతనాలు కోరవచ్చు; అధిక సౌకర్యాలను అభిలషించవచ్చు; అది సంప్రతింపుల ద్వారా, విజ్ఞప్తులద్వారా, ప్రభుత్వాధిపతులను ఒప్పించుటద్వారా సామరస్యంగా జరుగవలసిందేగాని, తత్సాధనకు సమ్మె ఆయుధం కారాదు. మామూలు కార్మికులకు ప్రజలకు మధ్య, ప్రభుత్వోద్యోగుల మధ్య ఎంతో తేడావున్నది. కార్మికుల కంటే, ప్రజలకంటే, ప్రభుత్వ యంత్రాంగాన్ని నిర్వహించే ఉద్యోగులమీద వున్న బాధ్యతలు అధికాధికం. ఈ దృష్టితో చూచినపుడు ప్రభుత్వోద్యోగుల సమ్మె క్షమార్హంకాదు.

ప్రభుత్వోద్యోగులు రాజకీయాలకు అతీతంగా వుండవలసినవారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా నిత్యపాలన నిమ్నోన్నతాలకు గురిగాకుండ నిష్పాక్షికంగా, సాఫీగా జరిగిపోవలెను. ప్రభుత్వోద్యోగులు రాజకీయాలకు అస్పదులైతే, ప్రజాస్వామ్యం పునాదులతో గూడా పెకలింపబడే ప్రమాదంవున్నది. ఇప్పటికే వుద్యోగులను పార్టీస్వార్థానికి వుపయోగించుకుంటున్నారనే అపవాదును ప్రతిపక్షాలు పాలకపార్టీ మీద వేస్తున్నవి. కాంగ్రెస్‌ను అట్లా నిందిస్తూగూడా, ప్రతిపక్షాలు వుద్యోగులను తమ వారినిగా చేసుకొనుటకు పోటీపడుతున్నవి. ఆ పోటీ పెరుపర్యవసానమే యీసమ్మె. దీనివల్ల రాజకీయాలకు అతీతంగా, సుసంఘటితంగా, సుశిక్షితంగా వుండవలసిన ప్రభుత్వయంత్రాంగం, పార్టీ క్షుద్రకక్షలతో చిందరవందరై, క్రమశిక్షణ నశించి, దైనందినపాలన లోపభూయిష్ఠమై, దేశము అధోగతిపాలు కాగలదు. కాంగ్రెసుమీద ద్వేషంతో, రాజకీయస్వార్థంతో దేశాన్నీ, ప్రభుత్వయంత్రాగాన్ని విషపూరితం జేసే పన్నాగానికి ఒడిగట్టవద్దని కమ్యూనిస్టు, సోషలిస్టాదిపార్టీలను కోరుతున్నాము.



## అస్సాం పరిస్థితి

అస్సాంరాష్ట్రంలో ప్రధాని శ్రీ నెహ్రూ మూడురోజులు పర్యటించి, అస్సామీలకు హితబోధ చేసివచ్చారు. అల్పసంఖ్యాక భాషావర్గాలకు ధైర్యం కలిగించారు. అస్సాం పర్యటనలో అస్సాం - బెంగాలీల అంతర్యుద్ధ ఫలితంగా 40 వేలమంది బెంగాలీలు వారియిండ్లనుంచి వెళ్ళగొట్టబడి నిరాశ్రయులు గావించబడ్డ దృశ్యాలు శ్రీ నెహ్రూ మనస్సును కలతపెట్టాయి. అస్సాంలో జరిగిన హింసాకాండజూచి శ్రీ నెహ్రూ హృదయం విషాదంతో కృంగిపోయింది. నిరాశ్రయులకు పునరావాసం కల్పించడంద్వారా అస్సాం ప్రజలు తమ హృదయపరివర్తనాన్ని నిరూపించుకోవాలని శ్రీ నెహ్రూ వుద్బోధ చేశారు. నెహ్రూ పర్యటనవల్ల, వారి వుద్బోధలవల్ల, సకాలంలో కేంద్రప్రభుత్వం తీసుకున్న సైనికచర్యలవల్ల అస్సాంలో కల్లోల పరిస్థితి కొంత చక్కబడవచ్చుగాని అంతమాత్రాన సమస్య పరిష్కారంకాదు. అస్సామేతర భాషావర్గాలలో యేర్పడివున్న అనుమాన, భయాలతో నిండిన వాతావరణం తొలగినప్పుడే సమస్యకు శాశ్వతపరిష్కారం యేర్పడుతుంది. భాషాసమస్యకు పరిష్కారమార్గం జరగవలసివుంది.

అస్సామీ పద్నాలుగు జాతీయభాషలలో ఒకటిగా గుర్తించబడినా, అస్సాం ఒక్కభాషకే నిలయంకాదు; యిందులో మూడు భాగాలున్నవి. గిరిజనుల మాతృభాష అస్సామీ కాదు. అట్లే కచార్ ప్రాంతంలో ప్రజల మాతృభాష బెంగాలీ. అందువల్ల అస్సాం లోని గిరిజనులకు, బెంగాలీలకు ఆమోదయోగ్యమయ్యేటంతవరకు అస్సామీ భాషను అధికారభాషగా చేయకూడదు. ఇష్టంలేనిప్రజలమీద బలవంతంగా భాషను రుద్ద ప్రయత్నించరాదు. అందువల్ల బలవంతంగాకాక, పరస్పరం ఒప్పందంద్వారా, అస్సాంలో భాషాసమస్యను పరిష్కరించవలసివున్నది. అది యిప్పుడు గాకుండా, సుహృద్భావ వాతావరణంలో జరగవలసివుంది. అంతవరకు అస్సామీని అధికారభాష చేయాలనే ప్రభుత్వప్రతిపాదనను వాయిదా వేయడం అవసరం.

రాజకీయవాదుల మాటలువిని కూడనిపనికి పూనుకోవడం ఎంతనష్టదాయకమో సమ్మె జేసిన ప్రభుత్వోద్యోగులకు స్వానుభవంతో తెలిసివచ్చింది. ఇకముందైనా ప్రభుత్వాన్ని ప్రతిఘటించే దుర్మార్గానికి పూనుకోవద్దని, సామరస్యమార్గాన్ని ఎన్నటికీ వీడవద్దని ప్రభుత్వోద్యోగులను కోరుతున్నాము. రాజకీయనాయకులదుర్బోధనలకు మోసపోయి, జీతభత్యాలు ఎక్కువకాగలవనే ఆశతో సమ్మెకుదిగిన అమాయకులైన వుద్యోగులను క్షమించమని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాము. చావుకు పెడితేలప్పు లంఘనానికి సిద్ధంగారనే అభిప్రాయం వుద్యోగులకు కల్గించకుండా; బెదరింపుకు పూనుకున్న తర్వాత కోర్కెలనుమన్నించే ఆనుచిత సాంప్రదాయాన్ని విడిచిపెట్టి, ఉపేక్షయంతోనేగాక ఏ సమస్య విషయంలోనైనా విలువ్నవరకు వెంటనే పరిష్కరించే పద్ధతికి గడంగవలసిందని; అది గౌరవప్రదమైనమార్గంగా వుండగలదని మనవిచేస్తూ, తనవుద్యోగుల కోర్కెలవిషయంలో సమ్మె ముందుకంటె నేడు అధికౌదార్యంతో పరిశీలించి, సహాయపడవలసిందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము.


## పంజాబు ఆర్డినెన్సు

ఇటీవల అస్సాం కల్లోలం, కేంద్రసిబ్బంది సమ్మె సమస్యలచాటున మరుగుపడింది కాని, "పంజాబీసుబా" ఉద్యమం ఏదోఒకరూపాన సాగుతూనేవుంది. పంజాబీసుబా సాధనకై అకాలీదళ్ వారు దేశవ్యాప్తంగా పంతకాల సేకరణవుద్యమాన్ని ప్రారంభించారు. సిక్కులు జూలై 27 తేదినుండి 48 గంటలపాటు తమ మతగ్రంథమైన "గురుగ్రంథసాహెబ్"ను ఎడతెరిపిలేకుండా పఠనం సాగించాలని కూడా ఆదేశించారు. సత్యాగ్రహంతో ప్రారంభమైన పంజాబీ సుబావుద్యమం కడకు మతతత్వం క్రిందికి మారి, పవిత్రస్థలాలైన సిక్కు గురుద్వారాలను అకాలీదళ్ వారు దుర్వినియోగపరుచుకోవడం జరుగుచున్నది. సిక్కుగురుద్వారాలను ఆశ్రయంగా చేసుకొని అకాలీలు చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు సాగిస్తున్నారు. చట్టవిరుద్ధ చర్యలకు ఆ పవిత్రాలయాలు ఆలవాలంకాకుండా అరికట్టుటకు, శాసనోల్లంఘనాన్ని ప్రోత్సహించే వారికి కఠినతరశిక్షలు విధించడానికి అవకాశమిచ్చే ఆర్డినెన్సును పంజాబు గవర్నర్ ప్రకటించారు. సంకుచితమైన, మతతత్వంతోకూడిన యీ పంజాబీసుబా వుద్యమాన్ని నిరోధించడానికి యీ ఆర్డినెన్సు బాగాతోడ్పడగలదు. మతం పేరుతో సంకుచితంగా సిక్కులు ప్రారంభించిన పంజాబీసుబా వుద్యమం నీరసించిపోయింది. పంజాబులోగాని, దేశంలో యితరచోట్లగాని ఆ వుద్యమంపట్ల సానుభూతి లేకపోవడమే దీనికి ముఖ్యకారణం. పంజాబ్ రాష్ట్రప్రభుత్వంకూడ యీ ఆందోళనను ధైర్యంగా ఎదుర్కొన గలిగింది. ఈ పరిస్థితులలో సంకుచితమైన, బాధ్యతారహితమైన యీ పంజాబీసుబా ఆందోళనను అకాలీదళ్ విరమించడమే శ్రేయస్కరం.

## అల్పసంఖ్యాకులు

భాషరీత్యా అల్పసంఖ్యాకులుగా వున్నవారు యిబ్బందుల పాలవుతున్నారని, వారి విషయమై ప్రభుత్వం తగుశ్రద్ధవహించి రక్షణకల్పించాలని యూనివర్సిటీగ్రాంట్స్ కమిషన్ అధ్యక్షుడు శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ మద్రాసులో ఒక సాహిత్య వేదిక ప్రారంభిస్తూ చేసిన ఉపన్యాసన సమంజసమైంది. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించదగినది. భాషాప్రయుక్తరాష్ట్రాలు ఏర్పడిన తర్వాత, ప్రతిరాష్ట్రంలోను యితరభాషకు చెందిన వారుకొందరుంటున్నారు. ఈ అల్పసంఖ్యాకుల భాషలను నిరుత్సాహపరచడం యీ నాలుగేండ్లుగా జరుగుతున్నది. భాషరీత్యా అల్పసంఖ్యాకులుగా వున్నవారు, తమ మాతృభాషను పిల్లలకు బోధించే వసతిలేక, ఇబ్బందులపాలవుతున్నారు. ఎక్కడికో పర్యవసానం లేదు. ఆంధ్రులు అనేకాళ్ళ ప్రత్యక్షనిదర్శనం. మద్రాసులోను, ఒరిస్సాలోను నిలచిపోయి వున్న లక్షలాదిఆంధ్రులు విద్యావిషయకంగా

—రెండవ 7 వ పేజీలో




## ● పెత్తనం వదలుకొని, యుద్ధానికిదిగిన బెల్జియం
## ● అమెరికన్లతటపటాయింపు: రష్యన్లముందడుగు
## ● కాంగోనాయకులు లుముంబా-కాసావూబూ

ఖండాంతరాలలో చిచ్చుపుట్టింది. శతృత్వం లోకోద్ధారకుల శాంతిప్రియత్వం బట్ట బయలైనది. శటస్థులు, చిన్నవారు ప్రపంచంలో నీతి నియమాలతో వున్నారుగాని పెద్దలకు 'పలుకుబడి'మీద కాంక్ష విపరీతమై అహంభావం ఎక్కువవుతున్నది.

ప్రపంచానికి శాంతి పెద్దలద్వారావచ్చేది కల్ల. కాని వీరిసంఘర్షణలవల్ల లోకానికి శాంతిలేదు. ఎవరికి వీలున్నకొద్దీ వారు జనాన్ని వుద్రేకపరుస్తున్నారు. వారిదోషాలు వీరు, వీరిదోషాలు వారు స్పష్టంగా వెల్లడి చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని నిరంతరాయంగా కొన్ని లోకోద్ధారక మార్గాల పేరిట, కీర్తిశేషులైన మహామహుల, లోకమాన్యుల పేరిట వీరు నడుపుతూవుంటారు. ప్రపంచయుద్ధానికి దిగకుండావుంటే, వుభయపక్షాలకు ప్రస్తుతంవుండేచే సంఘర్షణవలన నిర్మాణమైనప్రజకు చైతన్యం కలుగుతుంది. అది ఎట్లయినా లోకకల్యాణకారియే గనక దానినిగూర్చి చింతించనక్కరలేదు.

మొరపెట్టుకున్నారు. కొన్ని స్వతంత్ర ఆఫ్రికారాజ్యాల సేనలతోనూ, యితర తటస్థదేశాల బృందాలతోనూ సమితి కటాలం దిగినది. అమెరికా-రష్యా ముఖ్యులు తాముదూకడానికి సిద్ధంగావున్నట్లు ప్రకటించారు.

కాంగో ప్రభుత్వం శిధిలమైపోయింది. జనానికి తిండిలేదు, బొక్కసంలో పైసా లేదు. ఆహారంపంపడానికి రష్యా సిద్ధమైనది. 'మమ్మలను సామ్రాజ్యవాదులతో పాశ్చాత్యులిట్లనే ఏడిపించారు. మీబాధలు మేమెరుగుదుము. మీకు మేము సాయపడెదము' అని రష్యన్లన్నారు. అమెరికన్లు తటపటాయించేలోపుగా రష్యన్లు ముందడుగువేశారు.

లోకోద్ధరణాభిలాషులు రాజనీతి విశారదులు గావలెను. అవులింతలో (?) పేగులులెక్కపెట్టే చాతుర్యం అలవడవలెను. అమెరికన్లు ఎన్నటికి తెలుసుకుంటారో? కాంగోలో రష్యన్లకంటె అమెరికన్లు వెనకబడి వుండడమే గాక ఒక అపవాదుకూడా నెత్తికి తెచ్చు

కున్నారు. అక్కడ బెల్జియం శ్వేతముఖులకు నల్లటివారికి జరిగిన సంఘర్షణల సందర్భంలో అమెరికన్లు పక్షపాతం చూపినారని కాంగో ప్రధాని ఆరోపించినాడు. "అందువల్ల, మాకు సాయపడేట్లుంటే అమెరికన్లిక్కడకు రాండి గాని లేకుంటే వద్దు మహాప్రభో!" అని సమితి కార్యదర్శికి పాత్రిస్ లుముంబా (కాంగో ప్రధాని) వర్తమానం పంపినాడు.

(ప్రపంచలో ఎక్కడబట్టినా అమెరికా ప్రతిష్ఠకు ఏదోవిధాన దెబ్బతగులుతూనే వున్నది (జపాన్‌లోనుంచి యు-2 విమానాలను అమెరికన్లు మరలించవలసి వచ్చింది. అక్కడి ఆందోళనకారులు అమితంగా హడావిడిచేసినమీదటగాని ఈ పని జరగలేదు. బ్రిటిష్ ఆశ్రయంనుంచి ఎగిరి వెళ్ళి రష్యన్లచే కూల్చబడిన ఆర్‌బి-47 విమానపు గాధవల్ల బ్రిటిష్‌వారికి నెమ్మదిగా అమెరికన్లకు ఆశ్రయాలు మాని, చేయూత చేసేట్లున్నారు.)

వయసు. ఈయనకు కంటికి అద్దాలు, పిల్లి గడ్డం ఒకటి వున్నవి. ఇంకొకరు జోసెఫ్ కాసావూబూ, 43 ఏండ్ల వయసు, బాకాంగో తెగవాడు, మాంగో తెగ నాయకుడైన పాల్ బోల్యాతోనూ, ఉంగోంబే తెగ నాయకుడైన జాన్ బోలికాంగోతోనూ సంప్రదింపులు జరిపినాడు. ఇతడికీ లుముంబాకూ పడిరాదు.

కాంగోలో 150 తెగలున్నవి. ఇరవై-మూడు భాషలున్నవి. ఈ తెగలమధ్య మాత్సర్యాల లేకమున్నవి. ఇందర్నీకలిపి రాజ్యమేల వలసియున్నది.

జూన్ 30 (1960)న కాంగో స్వతంత్రం కానున్నది. అంతకుమునుపే తెగల కొట్లాటలు ఆరంభమైనవి. లులువా ఆనే ప్రాంతంలో జరిగిన కొట్లాటపెద్దది. 19వ శతాబ్దిలో బానిసవ్యాపారంచేసే అరబ్బీ వర్తకులకు భయపడి బాలూబా తెగవారు కరమటి సీమకు తరలి లులువాచేరి అక్కడి తెగలతో సమాధానపడి వారి దాక్షిణ్యంద్వారా అక్కడనేవుండి పొలాల్లో చాకిరీచేసుకొని పొట్టనింపుకుంటూ వచ్చారు. కాని కాంగో స్వతంత్రరాజ్యం అవుతున్నదని తెలియగానే వీరూ 'స్వరాజ్యం' వచ్చిందనుకొని, తాము చాకిరీచేసే భూములు తమవేనన్నారు. తమ జోలికి ఇతరులెవరూ రాకూడదన్నారు. అంతట క్షాత్రధర్మ పాలకులైన లులువా తెగవారు క్రోధోన్మత్తులై ఈటెలు, బల్లెములు, కత్తులు, కర్రలు సర్వం వినియోగించి వందలాది బాలూబా తెగవారిని చంపి, వారిగుడిసెలు తగలబెట్టినారు; ఇండ్లలోనూరి స్త్రీలను అపహరించుకొనిపోయినారు. అప్పుడు బెల్జియన్ సైనికులడ్డుపడి వేలాది బాలూబా తెగవారిని మరొక

ప్రాంతానికి తరలించి, రక్తపాతాన్ని ఆపినారు.

ఈ ప్రాంతంలో కథ ఇట్లావుండగా, కాంగో కరమటి కొనవుండే బాకాంగో జాతివారు జనం కాసావూబూను ప్రోత్సహించి ఎదురు తిరగనున్నారు. ఏక కాంగో శాసనసభలో అల్పసంఖ్యగా వుండడానికి వీరు అంగీకరించలేదు. ఇదిగాక ఈశాన్యానగల కొన్ని తెగలవారు, ఎన్నికలలో ఓడి, 'మా ప్రాంతం మాకు వేరేవుండవలెను' అని వాపుటా ఎత్తినారు.

ఏదోవిధాన ఈ మాత్సర్యాలను అణచి, కాసావూబూతో రాజీపడి లుముంబా తాను ప్రధానియై, కాసావూబూను అధ్యక్షునిగా చేశాడు. కొన్నాళ్లు బెల్జియన్లు కాసావూబూను మెచ్చినారు. పిమ్మట ఇద్దరినీ తూలనాడినారు.

ఈ తెగలపోరు స్వతంత్ర ఆఫ్రికా రాజ్యాల కన్నిటికీ వున్నది. ఘనరాజ్యంలో ఉంక్రూమా ప్రతాపాన్ని అషాంటీ తెగ నాయకులు ఎదిరించారు. నైజీరియాలో పడమటితెగ యొరుబావారికీ, తూర్పుతెగ ఇబోవారికీ పడదు. సోమాలియాలకు ఉత్తరాదినగల సూడానులో అసలు పడదు. కెన్యాలో (కెన్యా అంటారుగాని కీన్యా అని దానిని పిలువవలెనట) అధిక సంఖ్యాకులైన కికూయూ తెగవారు అధికారానికివచ్చి అల్పసంఖ్యాకులైన తమకెవరి హింసిస్తారని మసాయి తెగవారి భయం. కీన్యాకింకా 'నల్లవారి స్వాతంత్ర్యం' రాలేదు; వస్తుందన్నప్పుడే ఈ భయాలు. ఐక్యరాజ్యసమితి ఒప్పగించిన బెల్జియం పెత్తనం సాగించే రువాండా-ఉరూండీ ప్రాంతం ఇంక రెండు సంవత్సరాలలో విమోచనాన్ని

—రెండవ పేజీలో

## అమెరికా

నవంబరులో జరుగనున్న ఎన్నికలలో డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థిగా అధ్యక్ష స్థానానికి జాన్ కెన్నడీ, ఉపాధ్యక్ష పదవికి జాన్సన్‌లు ఎన్నికైనారు. రిపబ్లికన్‌పార్టీ (అంటే ఐసెనహోవర్‌పార్టీ) అభ్యర్థుల ఎన్నిక యింకా జరుగలేదు గాని ఇప్పటి ఉపాధ్యక్షుడు నిక్సన్ ఆ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా వుంటాడు.

ఈ దఫా ప్రజల గాలివాటం డెమొక్రటిక్ పార్టీ వైపు వున్నదంటున్నారు. కెన్నడీ 43 ఏండ్ల మధ్యవయస్కుడు. క్యాథలిక్కు. అమెరికాలో అధిక సంఖ్యాకులు ప్రొటస్టెంట్లు. 32 ఏండ్ల తర్వాత క్యాథలిక్ అభ్యర్థి తిరుగా పోటీచేస్తున్నాడు.

## జపాన్

కిషి రాజీనామా యిచ్చాడు. అతనిమీద హత్యాప్రయత్నం జరిగి, ప్రమాదంలేని గాయాలతో పడకమీద వున్నాడు. కిషి స్థానంలో ప్రధానిగా అతని పార్టీకిచెందిన హయాటో ఇకెడా ఎన్నికైనాడు. రష్యా, చైనాలపట్ల యితని వైఖరిలో మార్పు వుండవచ్చు.

పొందగలదు. కాని అందులోని ఆరున్నర అడుగుల ఎత్తుగల మనుష్యులకు తమక్రింద చాకిరీచేసే బ్రతిక్ బాహూటూ తెగవారు విజృంభిస్తే, వాటుసి తరాలుగా తాము వీరిపై చలాయించే పెత్తనం ఆఖరవుతుందేమోనని భయంగా వున్నది.

ఈ తెగల అభిప్రాయాలవల్ల ఆఫ్రికాలోని సీమల హద్దులలో మార్పులు రాగలవు.

# ఒక్క దెబ్బన ప్రపంచ సమస్యగా పరిణమించిన 'కాంగో'

కాని వుభయపక్షాలవద్ద సర్వనాశనకరమైన అస్త్రాలున్నవిగనుక ఎక్కడ ఏకలహం విషమించి లోకం భస్మమైపోతుందేమోనని భయమొకటి వున్నది.

ఆ భయనివారణకు మార్గం లోకోద్ధారకుల శాంతిప్రియత్వమందు విశ్వాసం కాదు. లోకోద్ధారక స్వయంబిరుదాంకితులుగాక మిగిలినవారు మేల్కొని, గట్టిగా ఒత్తిడిని తేగలిగితే ప్రపంచయుద్ధనివారణ అవుతుంది.

ఈలోగా యెక్కడెక్కడ చెలరేగే తిరుగుబాట్లను, విమోచనోద్యమాలను సవివరంగా మనం తెలుసుకుని మరింత జ్ఞానార్జన చేదాం.

◆ ◆ ◆

కాంగో ఉనికి ఆఫ్రికా ఖండంలో, క్యూబా వునికి అమెరికా ఖండంలో, రెటిలోనూ గడబిడ పెచ్చినది. అందువల్లనే ఖండాంతరాలలో చిచ్చుపుట్టినదంటిమి. ఇటువంటి పరిస్థితి వుండివుంటే మనకూ స్వరాజ్యం ఎంతో ముందుగా వచ్చేది. అప్పటికీ యిప్పటికీ కాలపురుషుని రూపే మారిపోయింది. అప్పుడెంత ఘోరం జరిగినా, అది లోకానికి తెలిసేటప్పటికే ఎంతో కాలమయ్యేది. ఇప్పుడో? ఏమూలన ఏమి జరుగుతున్నా అందరికీ తెలిసిపోతుంది. వెంటనే కలహప్రియులంతా సకక్షులను సమీకరించుకుని తయారౌతున్నారు.

కాంగోలో బెల్జియం తన పెత్తనం వదలుకుని, యింతలోనే సైన్యాన్ని మళ్లీ పంపింది. బెల్జియం కాంగోమీద 'యుద్ధం' చేస్తున్నది. గనక 'ఐక్యరాజ్య సమితి! లోకోద్ధారకులు రారండి, రక్షించండి' అని కాంగో ప్రధాని

కాంగోలో పాకిస్తానీయంకూడా ప్రబలింది. కటాంగా అనేసీమ కాంగోనుంచి విడివడి స్వతంత్రంగా వుండవలెనంటుంది. దీనికి లోపాయకారిగా బెల్జియం వారూ, కటాంగానాయకుడైన మొయిజ్ చోంబేను ఉత్తర రొడీషియాలోని శ్వేతముఖులు ప్రోత్సాహమిస్తున్నారు.

చివరకి కాంగోకథ ఏ పరిణామం పొందుతుందో తెలియదు. కాంగో స్వతంత్రం కాగలదనే అభిప్రాయం వెల్లడయినప్పటినుంచీ ఆనేక శక్తులయందు కదలిక కలిగింది. ఆ చరిత్రవిందాం. కాంగోలో ఇద్దరు ముఖ్యులున్నారు. ఒకరిపేరు పాత్రిస్ లుముంబా, బాటెటెలా తెగకు చెందినవాడు, 34 ఏండ్ల

కదిలతలమంది బాకాంగో జాతివారున్నారు. వీరు దాదాపు సగంమంది కాంగో కరమటికొనను వున్నారు (ఈ సంగతి ఇదివరకే విన్నాము). ఇంకా అంతమంది జనం పోర్చుగల్ వారి అంగోలాలో వున్నారు; అంతకు సమానంగా ఫ్రెంచి కాంగోలో వున్నారు. ఇంతమందీ కలిసి ఒక బాకాంగో రాజ్యం ఏర్పరచి, మాటాడీ రేవును చక్కచేసుకుంటే, మధ్య ఆఫ్రికా వ్యాపారానికంతా కీలకస్థానంలో ఈ రాజ్యం వుంటుంది.

కాంగోలో ఈశాన్యానగల కటాంగాలో వుండే లెంబా, టబ్‌వా జాతివారు ప్రక్కనున్న వుత్తర రొడీషియాలో, అంగోలా (యిది బ్రిటిష్‌వారి పెత్తనంలోవున్నది; ఆఫ్రికాలో ఏకసీమ అనేకముక్కలై పలువురికి-అనేక పాశ్చాత్యరాజ్యాలకు తలాఒకముక్క చిక్కినది) లో వున్నారు. కటాంగా నాయకుడైన మొయిసేటషోంబే తన కోనాకాట్ పార్టీశాఖలను ఉ. రొడీషియాలో స్థాపించెను. ప్రస్తుతం స్వతంత్రకాంగో నెరిరించి స్వతంత్రరావుటా ఎత్తింది ఈ కటాంగావారే. గడబిడ జరిగినతర్వాత లుముంబా, కాసావూబూ అక్కడకు వస్తామంటే కటాంగానుంచి వర్తమానంవచ్చింది కాసావూబూవద్దకు: 'నీవువస్తే పరవాలేదు, కాని అదుగ్రాఫ్రుడు లుముంబావద్దు!'

కాసావూబూ గట్టితెగమనిషి. మహాపొగరుబోతు. ఇతడిని చిన్నతనంలో మిషనరీగా (ఫాదరీగా) చేయవలెనని తల్లిదండ్రులాలోచిస్తే, యితడొక కలపవ్యాపారివద్ద గుమాస్తాఅయినాడు. పిమ్మట తెగద్వేషంగల అబాకోపార్టీకి నాయకుడై, గట్టిపోటు

—రెండవ 7.వ పేజీలో



# ఆంధ్ర శాసన సభ

ఆరేళ్లు వరుసగా కౌలుదారుగావుంటే

# భూమిపై జిరాయితీహక్కు

## క్రొత్త కౌలుదారీబిల్లు ముఖ్యాంశాలు

ఆంధ్రప్రదేశ్ ఉభయ శాసనసభలు యీ వారంకూడా సమావేశమై సప్లిమెంటరీ గ్రాంటులను ఆమోదించాయి. శాసనసభ, శాసనమండలి రెండూ భూగరిష్ట పరిమితులబిల్లును ఆమోదించాయి. అట్లనే హైదరాబాద్ సికిందరాబాద్ కార్పొరేషన్ల విలీనీకరణ బిల్లునుగూడ ఆమోదించాయి. క్రొత్త కౌలుదారీబిల్లు ఉభయశాసనసభలలో ప్రవేశపెట్టబడి సెలక్టుకమిటీ పరిశీలనకు పంపబడింది. శ్రీ వి.సి. సుబ్బారెడ్డి వ్యవహారం ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య సభాహక్కులను భంగపరచాడనే విషయంమీద చర్చజరిగి, కౌన్సిల్ ఛైర్మెనుచే త్రోసివేయబడింది. అట్లే స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీమాన్ రాజగోపాలాచారి చండీఘర్‌లో కాంగ్రెసు శాసనసభ్యుల గురించి జేసిన విమర్శమీద శాసనసభలో చర్చించబడి, స్పీకర్‌చే సభాహక్కుల కమిటీకి పంపబడింది.

ఉభయ శాసనసభల యీ సమావేశాలు 17 తేదితో కాలనిర్ణయం లేకుండా వాయిదా పడినవి.

### కాంగ్రెస్‌పార్టీ సమావేశం

గత 11 వ తేది శాసనసభా కాంగ్రెసు పార్టీ సమావేశం ఎట్టకేలకు జరిగింది. రక్షిత కౌలుదారీబిల్లుమీద చర్చజరిగిందట. పార్టీ వ్యవహారాలేమీ చర్చగావించబడలేదు కాని కౌలుదారీబిల్లుపట్ల పార్టీసభ్యులలో అధిక భాగం తీవ్రంగా విమర్శించారు. ఈబిల్లును సమర్థిస్తూ మాట్లాడినవారొకరిద్దరంటే అతిశయోక్తి కాదు.

### శాసనమండలి అధ్యక్షత

రాష్ట్ర శాసనమండలి అధ్యక్షపదవికి శ్రీ మాడపాటి హనుమంతరావుగారే తిరిగి ఎన్నుకోబడ్డారు. శ్రీ మాడపాటివారు తెలంగాణ ప్రాంతానికిజెందినా, స్వార్థరహిత ప్రజాసేవకులుగా, తన జీవితాన్ని దేశానికి అంకితంచేసి ఆంధ్ర తెలంగాణాల సమైక్యతకు కృషిచేసి ఉభయప్రాంతాల ప్రజల ఆదరాభిమానాలకు పాత్రులైన ఆంధ్రపితామహులనే కీర్తి సంపాదించారు. ఉప ముఖ్యమంత్రి శ్రీ రంగారెడ్డిగారన్నట్లు ఎవ్వరూ ఏ పదవినీ తనకైతాను అడిగి ఎరుగనివ్యక్తి. ఇట్టి ఆదర్శజీవి ఏకగ్రీవంగా శాసనమండలి అధ్యక్షుడుగా ఎన్నికగావడం సంతోషదాయకం.

### శాసనమండలిలో కమతాలబిల్లు

ఈవారం శాసనమండలిలో భూకమతాల బిల్లు ప్రధాన చర్చలఘోరణి దాదాపు శాసనసభలో వలెనే వుండినది. కమ్యూనిస్టు సభ్యులు యీ బిల్లువల్ల పేదలకు ప్రయోజనంలేదనీ, మినహాయింపులు కూడ వనీ వగైరా విమర్శలు సాగించారు. స్వతంత్రపార్టీ సభ్యులు శ్రీ యం. వి. శాస్త్రి, శ్రీ చీటి పరశురామనాయుడుగారలు బిల్లుమీద చక్కని విమర్శలేశారు. రాజ్యాంగరీత్యా బిల్లు చెల్లదనే వాదంతోపాటు, యీ బిల్లువల్ల భూమిమీద ఒత్తిడి హెచ్చుగలదనీ, యీబిల్లులో అధికారులకు హెచ్చు అధికారాలివ్వడంవల్ల అవినీతి పెచ్చుపెరిగే అవకాశంకలదని శ్రీ శాస్త్రి విమర్శించారు. వ్యవసాయార్థికరంగంలో యీ చట్టం కల్లోలం కలిగించగలదని శ్రీ పరశురామనాయుడు చెప్పారు. ఆధునాతన పద్ధతుల ద్వారా అధికోత్పత్తి సాగించవలెనుగాని, బంగారుగుడ్లుపెట్టే బాతును చంపడంద్వారా కాదని విశదీకరించారు. డాక్టర్ యం. వి. కృష్ణారెడ్డికూడా కమతాల నిర్ణయంవల్ల ఉత్పత్తి దెబ్బతినగలదనీ, సహకార వ్యవసాయం బలప్రదంకాదనీ చెప్పారు. శ్రీమతి కాంతదేవి రంగాగారు, బిల్లును ఉపసంహరించుకొని, 1962 ఎన్నికలలో యీ విషయంపై ప్రజల అభీష్టము సంపాదప్రయత్నించవలసినదిగా కోరారు. కాంగ్రెసు సభ్యులైనవారు కొందరు, స్వతంత్రపార్టీ సభ్యుల ధోరణిలో బిల్లును విమర్శించడం గమనార్హమైన విషయం. కాంగ్రెసుసభ్యుడు శ్రీ కె. రఘోత్తమరెడ్డి భూకమతాల నిర్ణయం మంచిదని కాదన్నారు. రైతులను యీ విధంగా శిక్షించబూనడం దేశాభ్యుదయానికి తోడ్పడదన్నారు.

బిల్లు ద్వితీయపఠన సందర్భంలో యీ బిల్లును ప్రజాభిప్రాయసేకరణకు పంపమని ఒకసవరణ ప్రతిపాదించారు కాని దానిని శాసనమండలి నిరాకరించింది. శాసనమండలి

—తరువ 12 వ పేజీలో

> ## సమితి అధ్యక్షులకు నెల జీతాలు
>
> పంచాయతీ సమితి అధ్యక్షులకు నెలకు రూ. 100 లు గౌరవ వేతన మిచ్చుటకు ప్రభుత్వం నిర్ణయించిందని ప్రణాళికామంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి వెల్లడించారు.
>
> సమితి కార్యకలాపాలపట్ల, పాలనపట్ల నిత్యం శ్రద్ధవహించే అధ్యక్షులకు యివ్వడంలో నష్టం లేదుగాని, సంతకాలు పెట్టడం వరకు బాధ్యత నిర్వహించే నామకార్థపు అధ్యక్షులకెందుకు?

# ద్వితీయప్రణాళిక నుండి తృతీయప్రణాళికకు..

> ****** శ్రీ పిడతల రంగారెడ్డి ******
> ( ప్రణాళికాశాఖామాత్యులు – ఆంధ్రప్రదేశ్ )

మన ద్వితీయ పంచవర్ష ప్రణాళిక సమాప్తం కావస్తున్నది. ప్రణాళికలు నిరంతరాయమైనవి. మన ఆశయమైన సోషలిస్టు తరిపాలనను నెలకొల్పేవరకు మనకు విశ్రాంతి అనేది లేదు. కాబట్టి ప్రతిరాష్ట్రమూ ఒక పంచవర్ష ప్రణాళిక నుంచి మరొక పంచవర్ష ప్రణాళికలో అడుగుపెట్టి, గతానుభవాల దృష్ట్యా, అభివృద్ధి తరువాతదశకు కృషి ప్రారంభిస్తుంది. అంతకుముందు సాధించిన ఫలితాలను పటిష్ఠం చేసుకొంటుంది. తొలి, మలి పంచవర్ష ప్రణాళికల కాలంలో అమలు జరిగిన పథకాల విజయం ఆధారంగా మన తృతీయ ప్రణాళిక పరిమాణం, స్వభావం నిర్ణయించబడుతున్నవి. దీనిని మనం వచ్చేసంవత్సరం చేపట్టవలసివుంది.

ఇప్పుడు ద్వితీయ ప్రణాళిక ఆఖరు సంవత్సరం జరుగుతున్నది. ఆంధ్ర తెలంగాణాలలో రెండు మొట్టాడే ప్రాంతల విలీనీకరణవల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం యేర్పడిన క్రొత్తలో కొన్ని చిక్కులు యెదురైనప్పటికీ పథకాలను విజయవంతంగా క్రమాభివృద్ధితో నడపగలిగాం. మొత్తం ప్రణాళికా కాలానికి వుద్దేశించబడిన రూ. 175 కోటి 74 లక్షల లోను రూ. 135 కోటి 80 లక్షలు తొలి నాలుగు సంవత్సరాలలోను వ్యయమైనవని అంచనా. ఆఖరి సంవత్సరంలో ఇంక రూ. 40 కోట్లను మాత్రమే ఖర్చుపెట్టవలసివుంది.

### వ్యవసాయం

ప్రణాళికలో వ్యవసాయిక కార్యక్రమాలకు అగ్రస్థానం ఇవ్వబడింది. ఆంధ్రప్రదేశ్ యిప్పటికే దక్షిణాదికి ధాన్యాగారమనే పేరు పొందింది. అది లోటు రాష్ట్రాలకు సర్వదా ఆహారాన్ని సరఫరాచేస్తున్నది. ఈ పరిస్థితిని నిలిపివుంచేందుకే కాక యింకా అభివృద్ధి పరచేందుకుకూడా ప్రయత్నం జరిపాం. ప్రణాళిక నాలుగవ సంవత్సరం ఆఖరునాటికి రాష్ట్రంలో అదనంగా 10 లక్షల 94 వేల టన్నుల ఆహారం వుత్పత్తికాగలదని భావించబడుతున్నది. ఈ విధంగా ద్వితీయ ప్రణాళిక లక్ష్యమైన 16 లక్షల 43 వేల టన్నులను సాధించేందుకు యింక 5 లక్షల 49 వేల టన్నులను పండించాలి. నాలుగవ సంవత్సరం ఆఖరునాటికి 447 విత్తనాల క్షేత్రాలు, 881 విత్తనాలకొట్లు నిర్మింపబడగలవని భావించబడుతున్నది. 'భూమి అభివృద్ధి' క్రింద దాదాపు 160 ట్రాక్టర్లు పంపిణీ చేయబడవచ్చు. ప్రభుత్వ శాఖ 5 బుల్‌డోజర్లను సంపాదించాలని సంకల్పం. ఆయిల్ ఇంజన్లు, ఎలక్ట్రిక్ మోటార్ల విషయంలో ప్రణాళికా లక్ష్యం వరుసగా 10,60,710 ఆయి వున్నది. చిన్న నీటిపారుదల పథకాలక్రింద, నాలుగవ సంవత్సరం ఆఖరునాటికి మొత్తం దాదాపు 2 లక్షల 13 వేల ఎకరాలకు నీటిపారుదల లభించవచ్చు. ప్రణాళికాకాలం తొలి నాలుగు సంవత్సరాలు పూర్తి ఆయేసరికి 35 వెటర్నరీ డిస్పెన్సరీలు, 60 చిన్న వెటర్నరీ డిస్పెన్సరీలు, 15 టూరింగ్ డిస్పెన్సరీలు, 66 పశువుల ప్రధమచికిత్సా కేంద్రాలు, 26 కీలక గ్రామకేంద్రాలు, 22 కోళ్లపోషణ విస్తరణ కేంద్రాలు, 4 జిల్లా కోళ్లపోషక కేంద్రాలు, 9 క్లినికల్ లేబొరేటరీలు, 16 గొర్రెల ఉన్ని విస్తరణ కేంద్రాలు, ఒక గొర్రెలపెంపకం కేంద్రం, ఒక గోసదనం నెలకొల్పబడాలి. ప్రణాళిక నాలుగవ సంవత్సరం ఆఖరునాటికి 39 కోట్ల 71 లక్షల చేపలు సేకరించబడతాయి. కోట్ల నిమిత్తం 70 ఇంజన్లు కొనబడతాయి, 30,024 చిన్న నైలాన్ పంపిణీ చేయబడుతుంది. 12 మత్స్యపోషక కేంద్రాలు, ఒకచలువకొట్టు నెలకొల్పబడతాయి. రేవుల నుంచి వినియోగకేంద్రాలకు చేపల శీఘ్ర రవాణాకై 3 వ్యాన్లు కొనబడతాయి. సహకారం, పశుకులనిల్వ, విక్రయ ధాన్యాగారాల క్రింద, ద్వితీయప్రణాళిక నాలుగవ సంవత్సరాంతరానికి 548 పెద్దరకం పరపతిసంఘాలు 4168 చిన్నరకం సంఘాలు ఏర్పడవచ్చు. 3000 సంఘాలు బలపరచబడవచ్చు, 75 పరపతి యూనియన్లు, 170 ప్రాథమిక విక్రయ సంఘాలు, 96 కొత్త భూమితనఖా బ్యాంకులు, 25 సహకార వ్యవసాయ సంఘాలు ఏర్పడవచ్చు. ఇదికాక 2491 మంది సహకార శాఖ అధికారులకు శిక్షణ, 36,275 మంది సభ్యులకు బోధన జరుపబడవచ్చు. 1959–60 అంతానికి స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక ఋణాలక్రింద రూ. 24 కోట్ల 10 లక్షలు ఇవ్వబడవచ్చు.

### నీటిపారుదల, విద్యుచ్ఛక్తి

గ్రామీణ జీవితపరిస్థితుల అభివృద్ధికై నీటిపారుదల, విద్యుచ్ఛక్తిరంగాలలో శీఘ్రాభివృద్ధి అవసరమని భావించబడుతున్నది. కాబట్టి శీఘ్రఫలితాలనుయిచ్చే పథకాలు, దీర్ఘకాలిక పథకాలుకూడా చేపట్టబడుతున్నవి. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఆనకట్టపని, కాలువపనికూడా చురుగ్గా జరుగుతున్నవి. ఇందునిమిత్తం ద్వితీయప్రణాళికలో కేటాయించబడిన రూ. 32 కోట్ల 30 లక్షలలోను అప్పుడే 27 కోట్లు ఖర్చుఅయినవి. ప్రణాళిక ఆఖరుసంవత్సరంలో రూ. 9 కోట్లను ఖర్చు చేయాలని సంకల్పం. వైరవానితిప్ప ప్రాజెక్టు పని, కృష్ణా బారేజ్ 70 గేట్లస్థాపన పనికూడా యీ సంవత్సరం పూర్తికావలసివున్నవి. తుంగభద్ర ఎగువకాలువ మొదటి అంచె పథకం అమలుజరుగుతున్నది. దీనిక్రింద మైసూరులో 68 వేల యెకరాలకు, ఆంధ్రప్రదేశ్‌లో లక్షా 19 వేల 150 యెకరాలకు నీటిపారుదల లభిస్తుంది. మధ్యపెన్నారు జలాశయం కట్టడం పని ఆరంభమైంది. దక్షిణ, ఉత్తర కాలవపని సంతృప్తికరంగా జరుగుతున్నది. పోచంపాడు ప్రాజెక్టుపని త్వరలోనే ఆరంభమవుతుంది. దీనికి రూ. 15 కోట్లు ఖర్చుకాగలవని అంచనా. దీనిక్రింద మొదట 3 లక్షల 60 వేల యెకరాలకు నీటిపారుదల లభిస్తుంది. పెన్నా– మద్యరకం ప్రాజెక్టులనని వివిధఘట్టాలలో కొనసాగుతున్నది. కర్నూలు–కడప కాలువ అభివృద్ధిపని

— తరువ 11 వ పేజీలో




# ● వెయ్యిమందిగల వాకాడు హాస్టలుకు రేడియో
# ● కొమ్మలపూడిస్టేషన్‌కు బుకింగ్ సౌకర్యం కావాలె
# ● రామానాయుడుపల్లె దహనం: 50 వేలు నష్టం
# ● ఎయిడెడ్ సర్వీసును గుర్తించాలె: జీతాలలో కోతకూడదు-పెదచెర్లోపల్లి ఉద్యోగుల తీర్మానం

## వాకాడు హాస్టలు

ఇంత శీఘ్రపురోగతిలో, యింత సురక్షితంగావున్న, హాస్టలు కనబడదంలేదు. గత సంవత్సరం యీ హాస్టలులో సుమారు 700 మంది బాలబాలికలుండగా యీ సంవత్సరం ఆ సంఖ్య వెయ్యికి పెరిగిందట! ఇంతమందికి భోజనవసతి—ఏ లోటూ లేకుండా—చూడడమేటుంచి వారిని కట్టుబాటులో పెట్టడం సామాన్యమైన విషయంగాదు. ఈ అసాధారణ శక్తి శ్రీ ఎల్. బాలకృష్ణారెడ్డిగారికే తగింది.

హాస్టలు బాలబాలికలకు 10 తేది రేడియో సౌకర్యం కల్పించబడింది. ఈ ప్రారంభోత్సవం జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారు జరిపారు. ఈ సందర్భంలో చంద్రశేఖరరెడ్డిగారు హాస్టలును గూర్చి యిలా అభిప్రాయం వెలిబుచ్చారు.

"10—7—60 తేది సాయంత్రం 6—30 గంటలకు యీ హాస్టలులో దాదాపు వెయ్యి మందికి పైగా చేరిన బాలబాలికలతోటి కార్యక్రమంలో పాల్గొనే భాగ్యము లభించినది... ఇంత పెద్ద హాస్టలు సక్రమముగా, మంచి పద్ధతిలో, ఆదర్శవంతముగా, రాష్ట్రములో ప్రథమస్థానమునకు అర్హతగలిగి నడుపుచున్నందుకు మనజిల్లా శ్రీ జలంధర యుకడియున్నారు."

—పి. వి.

## యువకులనుచేర్చి

యువకులనుచేర్చి మంటలు యితరయిండ్లకు వ్యాపించకుండా నిరోధించారు. యువకసంఘ కార్యదర్శి శ్రీ టి. ఓబులనాయుడుగారు నెల్లూరుకుపోయి అగ్నిమాపకదళంవారిని తీసుకొనివచ్చి, శేషవర్షామునకు మంటలనార్పగలిగారు. ఈ ప్రమాదంవల్ల 50 వేల రూపాయల ఆస్తి నష్టముంటుందని అంచనా వేయబడుతున్నది. ప్రభుత్వం యీ బాధితులకు తగిన సహాయం చేయవలెను.

—యం. పెంచలయ్య.

## పెదచెర్లోపల్లె ప్రాథమికోపాధ్యాయ సంఘం

కనిగిరి తాలూకా పెదచెర్లోపల్లె ప్రాథమికోపాధ్యాయ సంఘం సమావేశమై మ్యునిసిపల్ బోర్డు పాఠశాలల ఎయిడెడ్ సర్వీసును తొలగించి నూతనస్కేలున్ని నిర్ణయించినందుకు తీవ్రఆందోళన చెందుతూ, జీతంలో కోతపెట్టడం ఘోరమైన అన్యాయమని వెలిబుచ్చుతూ, ప్రభుత్వం దీనిని గుర్తించి యీ అన్యాయాన్ని తొలగించాలని, ఎయిడెడు సర్వీసునుగూడా గుర్తించి, నూతన జీతనములు యివ్వాలని ప్రభుత్వమును కోరుతూ తీర్మానించబడింది.

—గంపా వెంకటేశ్వర్లు.

## కావలి కళాశాల

లిటరరీ ఫోరం ప్రథమ సమావేశం 14 తేది కళాశాల మేడమీద జరిగింది. తేనీటి విందు అనంతరం, ప్రిన్సిపాల్ శ్రీ మలిరెడ్డి పట్టాభిరామరెడ్డిగారు విక్టర్ హ్యూగో వ్యక్తిత్వాన్నిగూర్చి, వారి అభిప్రాయాలనుగూర్చి, తాను ఆంగ్లంలో వ్రాసిన వ్యాసాన్ని చదివారు. కళాశాల అధ్యాపకులు శ్రీయుతులు యం. మాధవరావు, కే. వి. రమణారెడ్డి, యం. జె. మాణిక్యారావు గారలుగూడా ప్రసంగించారు.

నూతన సంవత్సరానికి సమితి అధ్యక్షులుగ శ్రీ యస్. వి. భుజంగరాయశర్మ, కార్యదర్శిగా శ్రీ కే. నాగరాజరావుగారలు ఎన్నుకోబడ్డారు.

—పి. వి.

## మూడులక్షల రోడ్డు ముదనష్టం!

మూడేళ్లనాడు—అంటే 1957 లో మూడులక్షల రూపాయల ఖర్చుతో నిర్మాణమైన కొవ్వూరు డైవర్షన్ ట్రంకురోడ్డు (పెన్న బ్రిడ్జి నుండి నేరుగా వేయబడిన రోడ్డు), కొవ్వూరుకు ఉత్తరంగా లెవల్‌క్రాసింగు లేని కారణంగా, రాకపోకలు జరుగకపోవడమేగాక, వేసినరోడ్డు ముదనష్టమైపోయింది. ప్రభుత్వం రైల్వే వారికి వ్రాస్తేగిస్తే; వారు అనుమతిస్తేగిస్తే; లెవల్‌క్రాసింగు ప్రారంభమయితేగియితే: యీ రోడ్డును మళ్లీ క్రొత్తగా వేసుకోకతప్పదు. కేంద్ర—రాష్ట్ర ప్రభుత్వాలు ఒకటే అయినపుడు, అవసర విషయాల్లో గూడా యిలాంటి జాప్యం ఎందుకు జరగాలనో, ఎందుకు జరుగుతుందో ఆశ్చర్యం! పాదుపుమాత్రం యిలాంటింటికి వర్తించదు కాబోలు!

రైల్వేవారిని యీవిషయంలో తొందరజేస్తానన్నారు మంత్రి శ్రీ సత్యనారాయణరాజు—శాసనసభలో బస్వారెడ్డి శంకరయ్యగారు మంత్రి నుండి ఈ సమాధానం సంపాదించారు.

# ప్రణాళికా ప్రచార సప్తాహం
## నెల్లూరులో, వివిధ పంచాయతీ సమితులలో

ప్రణాళికా ప్రచార వారోత్సవాలు 10 తేదినుండి వారంరోజులపాటు జిల్లావ్యాప్తంగా జయావహంగా జరిగాయి. నెల్లూరు టవునుహాలులో, బ్యాంకులో జరిగిన సభలను గూర్చి గతవారమే యిచ్చాము. మిగతవి దిగువ యిస్తున్నాము.

### నెల్లూరు

15 వ తేది, వి. ఆర్. కాలేజి ఆవరణలో శ్రీ తిక్కవరపు రామిరెడ్డి అధ్యక్షతన నెల్లూరులో పాఠశాలలు ప్రచారోత్సవాన్ని జరిపాయి. ఊరేగింపులు, సాంస్కృతిక ప్రదర్శనలు ఈ ఉత్సవంలో అంగాలు. ఆరోజు పాఠశాలల విద్యార్థి విద్యార్థినులకు వక్తృత్వపు పోటీలు జరిగాయి. వీటిలో కస్తూరిదేవి మల్టిపర్పస్ స్కూలుకుచెందిన కుమారి ఉషారాణి, కుమారి ఎ. ఎల్. కనకాంబ, టి. పి. లక్ష్మి (సి. ఎ. ఎమ్. హైస్కూలు), శ్రీ ఎల్. కె. ప్రసాదరావు, (వి. ఆర్. కాలేజి హైస్కూలు) శ్రీ ఎం. రాజారావు (సెంట్ పీటర్స్) శ్రీ ఎ. ఆర్. వెంకటరమణ (వి.ఆర్. హైస్కూలు) బహుమతులు పొందారు. ఈసందర్భంలో జరిగినసభలో వి. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. సుబ్బారెడ్డి, సెంట్‌పీటర్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు శ్రీ సి. వి. ఎల్. నరసింహారావు, శ్రీ వి. సుందరరాజారావు, శ్రీమతి అల్లాడి అన్నపూర్ణమ్మ గారలు మాట్లాడారు.

### ఆత్మకూరు

ఆత్మకూరు సమితి రివిన్యూ, విద్యాశాఖల వారి ఆధ్వర్యాన 12, 13 తేదులలో ప్రణాళికా వారోత్సవాలు జయప్రదంగా జరిగాయి. ప్రభాతభేరితో కార్యక్రమం ప్రారంభమైంది. బడిపిల్లలతో వుత్సవం జరిగింది. మిఠాయి పంచారు. సాయంకాలం కమ్యూనిటీ హాలులో జరిగినసభకు హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ సీతారామదాసు గారు అధ్యక్షత వహించారు. బి. డి. ఓ. శ్రీ కె. శ్రీనివాసరావు, యస్. ఇ. ఓ. శ్రీ వి. రాధాకృష్ణమూర్తి, ముఖ్యసేవిక శ్రీమతి కె. లక్ష్మి రెండు ప్రణాళికలవల్ల సాధించిన విజయాలను వివరించారు.

—కొరవ 10 వ పేజీలో

### ఆత్మకూరు శిబిరము

ఆత్మకూరు-చేజర్ల-ఉదయగిరి పంచాయతీ సమితులకు చెందిన 80 మంది పంచాయతీ

—కొరవ 10 వ పేజీలో

## కొమ్మలపూడి రైల్వేస్టేషన్

కొమ్మలపూడి — గురివిందపూడి రైల్వే ప్రయాణీకుల సమావేశం పార్లమెంటుసభ్యులు శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. శ్రీయుతులు కె. వేణుగోపాలరెడ్డి, టి. సుబ్రహ్మణ్యం, పి. చెన్నప్పరెడ్డి పి. పిచ్చిరెడ్డిగారలు ప్రసంగిస్తూ, కొమ్మలపూడిస్టేషనులో బుకింగ్ సౌకర్యాన్ని కల్పించుటలో సహాయపడవలసిందిగా శ్రీ ఆర్. ఎల్. రెడ్డి, జోనల్ కమిటీ సభ్యుడు శ్రీ పత్తి సుబ్బారావుగారలకు విజ్ఞప్తి చేశారు. కొమ్మలపూడి స్టేషనులో బుకింగు ఏర్పాటుచేయుట ద్వారా చుట్టుప్రక్కలవున్న 30 గ్రామాల వారికి రైల్వేప్రయాణ సౌకర్యం కల్పించవలసిందిగా రైల్వే అధికార్లను కోరుతూ సభలో ఒక తీర్మానం గావించబడింది. ఈ విషయంలో శ్రీ లక్ష్మీనరసారెడ్డిగారి నాయకత్వానికి దక్షిణ రైల్వే జనరల్ మేనేజరువద్దకు రాయబారం పోవుటకుగూడా నిర్ణయించబడింది.

—పి. వి.

## రామానాయుడుపల్లెలో 40 యిండ్లు దహనం

ఉదయగిరి తాలూకా నందవరం మజరా రామానాయుడుపల్లెలో 14 తేది అగ్నిప్రమాదం సంభవించి 40 యిండ్లు కాలిపోయినవి. నందవరం యువకమండలివారు 150 మంది


# అధిక పంటకు : భూమిసత్తువకు

* * * * * * * *

## ఎముకల పిండి - ఎముకల జవ

భూమిసత్తువకు, అధికపంటకు అద్భుతంగా పనిజేయును

మాచే తయారుచేయబడి - ప్రభుత్వంచే రిజిష్ట్రేషను సర్టిఫికేటు పొందబడిన - అన్నిపైర్లకు ఉపకరించు

**** మిశ్రమ ఎరువులు ****

కేరళ ప్రభుత్వ ఫ్యాక్టరీలో తయారైన

## సూపర్ ఫాస్ఫేటు

సరికొత్త సరుకు

మైసూరు కంపెనీవారి అన్ని పైర్లకు

## తెగుళ్ళ మందులు

మావద్ద తయారుగా వున్నవి - రైతులు త్వరపడవలెను

గమనిక : కొడవలూరులోని మా ఫ్యాక్టరీవద్ద నెల్లూరుధరలకే సరఫరా చేయబడును.

** మా విజయవాడ - తెనాలి ఏజంట్లు **

పోలవరపు శివరామకృష్ణయ్య,

ఎస్. బి. 24 - కాశేశ్వరరావు మార్కెట్ - విజయవాడ-1.

* * * * * *

కూరపాటి రాధాకృష్ణమూర్తి - మారిస్‌పేట - తెనాలి

## ఆంధ్ర బోన్‌మిల్ కంపెనీ,

స్టోన్‌హవుస్‌పేట (రేబాలవారి సంగు) నెల్లూరు

నెల్లూరు టెలిఫోను : 67 * కొడవలూరు టెలిఫోను : 3

## వేలము

### నెల్లూరుజిల్లా అఫీ॥ రిసీవరు కోర్టులో

నెల్లూరు సబ్ కోర్టు I. P. 45 of 1956.

మేడెం శ్రీనివాసులు —ఇన్ సాల్వెంటు.

పై నెంబరులోని ఇన్ సాల్వెంటు తాలూకు నెల్లూరు సంతపేట అస్పత్రిరోడ్డులోని యిండ్లను నెల్లూరుజిల్లా అఫిషియల్ రిసీవరు వారి ఆఫీసులో 4-8-60 తేది మధ్యాహ్నం 2 గంటలకు బహిరంగవేలము వేయబడును.

—సి. యల్. శాస్త్రి,
అఫిషియల్ రిసీవరు, నెల్లూరు.

### దోర్నాల డి. ము. కోర్టులో

S. C. 312 of 57. E. P. 74 of 60

స. చిన్న వెంకయ్యశెట్టి —వాది.

యం. మస్నెగుంట నాగడు —ప్రతివాది.

వేలముప్రకటన:-

ప్రతివాది తా॥ చెర్కులపాడు గ్రామం లోని యింటిని 2-9-60 తేదిన పైకోర్టులో వేలము వేయబడును.

—యన్. కృష్ణమాచారులు,
వాది అడ్వకేటు.

### అనంతపురం డి. ము. కోర్టులో

O. S. 28 of 59. E. P. 106 of 60.

అప్పా సుందరరావు - అనంతపురం—వాది.

తూడాటి సుబ్రహ్మణ్యం, అనంతపురం —ప్రతివాది.

వేలంనోటీసు:- ప్రతివాది వాక్కు అనుభవంగల షెడ్యూలు దాఖలాఆస్తిని 16.9.60 తేదిన పై కోర్టువారియెదుట బహిరంగముగా వేలము వేయబడును.

— షెడ్యూలు —

అనంతపురం రి. సదరు సబ్ రి. డిస్ట్రిక్టుకు చేరిన బుక్కరాయసముద్రం గ్రామపొలం జమీను.

స. నె. ఎ. సె. శిరం T.D.

ఇనాం: శరి: 576/2 1-56 19.14.0 1300

—జి. శ్రీరాములు - వాదివకీలు.

### బాపట్ల డి. ము. కోర్టులో

O. S. 1021 of 31. E. A. 105 of 60.

కొండూరి చెంచిరెడ్డి —పిటీషనరు.

ఇడూరి పట్టాభిరామిరెడ్డి, పా॥-కొల్లపూడి —రెస్పాండెంటు.

యీ నెంబరులో రెస్పాండెంటు అయిన మీకు హేతువు నోటీసు నిమిత్తం 5-8-60 తేదికి వాయిదా వేయబడినది. గాన మీరు సదరు తేదిన ఉ॥ 11 గం॥కు సదరు కోర్టు వారియెదుట హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకొననియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని యిందుమూలముగా తెలియ చేయడమయినది.

—కోన ప్రభాకరరావు,
పిటీషనరు అడ్వకేటు.

### నెల్లూరు సబార్డినేటు జడ్జిగారి కోర్టులో

S. C. S. 239 of 56. E. P. 101 of 59.

T. C. స్వామినాథపిళ్లై—వాది-(డి. హో.)

మంకు లక్ష్మమ్మ —ప్రతివాది.

జామీనుదారగు అబ్దుల్ జమాయిల్ సాహెబుగారికి నోటీసు:-

పై నెంబరున డిక్రీహోల్డరు సీమీద అమలు జరిపి డిక్రీమొత్తమును రాబట్టుకొనుటకుగాను వారంటు దరఖాస్తు దాఖలు చేసుకొని వున్నారు. నీకు యేలాటి ఆక్షేపణలున్నను 28-7-1960 తేదిన పై కోర్టుకు హాజరై తెలుపుకొనవలయును.

— మొంగళ్ళూరు శివయ్య,
డిక్రీహోల్డరు అడ్వకేటు.

# నెల్లూరు ముచ్చట్లు

—విమర్శకుడు

### డాక్టర్ గోపాలరెడ్డి

కేంద్ర రివిన్యూ పౌరవ్యయ శాఖా మాత్యులు డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి గారు 30 తేది ఉదయం 6-05 గంటలకు విమానంలో మద్రాసుచేరి, తిరుగా 31 తేది రాత్రి 11-55 గంటలకు బయలుదేరి ఢిల్లీకి పోయెదరు.

### నెల్లూరుపౌరులు త్రాగుటకు మూడురోజులు మురుగునీరు

అతుకు పైగాగల నెల్లూరు పౌరులు గత వారంలో మూడు నాలుగు రోజులపాటు మురుగునీరు త్రాగవలసి వచ్చింది.

క్రొత్తగా త్రవ్వబడి, ఆరుమాసాలుగా పాడుబడి వుండిన రెండు బావులలోని మురుగునీరు, 15, 16, 17 తేదులలో కుళాయిలకు సరఫరా చేయబడినవి. ఈ మురుగునీటిని బయటకు కొట్టివేసి, మరల వూరిన పరిశుభ్రమైన నీటితో ట్యాంకులనింపి, కుళాయిలకు సరఫరా చేయవలసింది పోనిచ్చి, నెల్లూరు పౌరులు పశువులని కాబోలు, ఆ మురుగు నీటినే వారిచేత త్రాగించారు. దేముడు దయవల్ల అంటువ్యాధులు వ్యాపించి పట్టణాన్ని క్షోభపెట్టలేదే గాని, దాని దుష్ఫలితాల ప్రభావం పౌరుల ఆరోగ్యం మీద లేకుండా పోతుందా అనే సందేహం మాకున్నది.

15 తేది కుళాయి నీర్లు దుర్గంధభూయిష్టంగా వుండినవి. కాని ఆ దుర్గంధంతో, క్లోరిన్ వాసన రావడంతో, మందు ఎక్కువగా కలిపారని భ్రమపడ్డారు ప్రజలు. కాని విచారించగా జరిగినకథ యిది.

ఈ బాధ్యతారహితమైన పనికి కారకు లెవరో తెలియదు. ఈ బావులలోని మురిగి పోయిన నీటిని ఒక గంటపాటు ఏటికి పంపుతుండినారని, యింతలోగా టవునులోని కొన్ని ప్రాంతాలలో కుళాయిలలో నీరు రావడంలేదని తెలియగా, మురుగునీటిని కుళాయిలకు మరలించారని తెలుస్తున్నది. మురుగునీటిని ట్యాంకులకు కొట్టుటకు ఒక ఉద్యోగి నిరాకరించాడని, కాని మునిసిపాలిటీలోగాని, నీటి సరఫరాలోగాని సంబంధం లేని, మంచినీటి విస్తరణ పథక ఎగ్జిక్యూటివ్ యింజనీరు ఆ మురిగినీటినే కుళాయిలకు సరఫరా చేయవలసిందిగా ఆదేశించాడని, ఆ అధికారి వ్రాతపూర్వకమైన వుత్తర్వుతో ఆ వుద్యోగి ఆ నీటిని ట్యాంకులతో నింపాడని తెలుస్తున్నది. ఆ వుత్తర్వునిచ్చుటకు ఆ అధికారికి అధికారమెవరిచ్చారో, ఒకవేళ అధికారమున్నా అలాంటి ప్రమాదకరమైన పని అతనెందుకు చేశాడో దురూహ్యం.

ఇంతకూ మునిసిపల్ పాలనలో చిత్తశుద్ధి లేకపోవడమే యీ అనర్థాలన్నిటికీ కారణమని మా అభిప్రాయం. సమ్మానితులైన ఛేర్మన్ శ్రీ మహబూబ్ ఖాన్ యీ విషయాన్ని కూలంకషంగా విచారించి, దీనికి బాధ్యులైన వారిని మందలించి, యికముందైనా యిలాంటి అలుసులు పునరావృత్తం కాకుండా చూడాలని కోరుతున్నాము.

మునిసిపాలిటీలో జరిగే దుష్పాలన ఎత్తి చూపుతున్నామంటే, అది సహకారభావంతోనే సదుద్దేశ్యంతోనే గాని, ఛేర్మన్ను విమర్శించుటకు కాదనేది గమనించకోరుతాము. మునిసిపల్ ఆఫీసుస్థితి అధ్వాన్నంగావుందని కొందరు చెప్తున్నారు. కుడుముసాహెబు, కిళ్ళుంది మీద మేనేజరు, కమీషనర్లకే అదుపు లేకుంటే, యిక మునిసిపల్ పాలన ఎట్లా జరుగుతుంది? అసలు పదవి విరమణ చేసిన మేనేజరుకు మునిసిపల్ ఆఫీసులో పనియేమి? మహబూబ్ ఖాన్ గారు యిలాంటి లోటు పాట్లన్నిటినీ సవరించకుంటే, అది వారి ప్రతిష్ఠకే భంగకరమని, ఛేర్మన్ గా వారి విజయాన్ని ఆకాంక్షించే మా బోంట్లము సలహా చెప్పడం తప్పు కాదనుకుంటాము.

### సమ్మె సందర్భంలో కేసులు

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె సందర్భంలో, 11 తేది రాత్రి బిట్రగుంటలో అరెస్టుగావింపబడిన రైల్వే కార్మిక నాయకులు శ్రీయుతులు వై. సుందరమూర్తి, యం. పడిలేలు, వి. మైకేల్, షేక్ మస్తాన్, మహమ్మద్ యూసఫ్, యన్. లక్ష్మయ్య, పి. శ్రీరాములు (బిట్రగుంటలో 8 మంది అరెస్టు గావింపబడినట్లు గతవారం పొరపాటున ప్రకటించబడింది. అరెస్టయినవారు 7 మందే. —సం.) గారలపై, 1960 అత్యవసర సరఫరా రక్షణ ఆర్డినెన్సు 5 వ సెక్షన్ క్రింద, అక్రమ సంఘంగా యేర్పడినందుకు ఇం. పీ. కో. 143 వ సెక్షన్ క్రింద కేసు నమోదుచేయబడి, కావలి అడిషనల్ జిల్లామునిసిఫ్-మేజస్ట్రేటు కోర్టులో చార్జిషీటు దాఖలు చేయబడినట్లు తెలుస్తున్నది.

పై ఏడుమంది ముద్దాయిలు 18 తేది జామీనుమీద విడుదలైనారు.

◆ ◆ ◆

సమ్మె సందర్భంలో అరెస్టుగావింపబడి, జామీనుపై విడుదలచేయబడ్డ కలిచేడు పోస్టు మాస్టరు శ్రీ కె. సత్యనారాయణశెట్టిపై, కేంద్ర ఆర్డినెన్సు 4, 5 సెక్షన్లక్రింద గూడూరు మునిసిఫ్ మేజస్ట్రేటు కోర్టులో చార్జిషీటు దాఖలు చేయబడింది. విచారణకు యీనెల 28 తేదికి వాయిదా వేయబడివున్నది.

◆ ◆ ◆

పోస్టల్ శాఖకు సంబంధించి సమ్మెకు మూఖ్యకారకులైన 6 మంది గుమాస్తాలు— శ్రీయుతులు ఆర్. వి. రాజశేఖరం, వి. రామచంద్రుడు, యస్. జయరామరావు, యస్. బాలశంకర్, కె. సూర్యప్రకాశం, పి. లక్ష్మీనారాయణగారలు వుద్యోగాలనుండిసస్పెండు చేయబడ్డారని తెలుస్తున్నది.

వీరుగాక మరో 4 గురు తాత్కాలిక గుమాస్తాలు-శ్రీయుతులు యస్. యల్. వెంకయ్య, వి. వెంకోబరావు, జే. యస్. రామచంద్రరావు, పి. రమణయ్య గారలనుకూడా సర్వీసు నుండి తొలగిస్తూ నోటీసులు అందచేయబడినట్లు తెలుస్తున్నది.

### తండ్రిహత్య: కొడుకుకు 7 ఏండ్ల శిక్ష

నెల్లూరు తాలూకా కొత్తూరులో కొమరగిరి పోలయ్య తన తండ్రి పోలయ్యను కాటిదబ్బతో కొట్టి చంపినాడన్న నేరాన్ని, నెల్లూరుజిల్లా సెషన్సుజడ్జి శ్రీ సి. మురహరిరావుగారు విచారించి, ముద్దాయి పోలయ్యకు 7 సంవత్సరాలు కఠినశిక్ష విధిస్తూ 16 తేది తీర్పుచెప్పారు.

పోలయ్య తన భార్య, తన చవితల్లి కుమారుని భార్య మీదచేతులువేసిన విషయంలో తగాదాపడగా, ఆ వివాదంలో అడ్డువచ్చిన తండ్రిని కాటిదబ్బతో కొట్టగా, అతడు చనిపోయినట్లు నేరం మోపబడింది, దానిని హత్యక్రింద కాక

## విషప్రయోగంతో గర్భిణిస్త్రీహత్య

### పూడ్చిపెట్టబడిన శవం బయటకు తీయబడింది

నెల్లూరు తాలూకా ముద్దమూడి గ్రామంలో 11 తేది షేక్ అబ్దుల్లా రెండవభార్య, నిండుగర్భిణి అయిన రసూల్ బీ కడుపునొప్పితో బాధపడుతుండగా, అబ్దుల్లా మొదటి భార్య షేక్ మీరాబీ, కషాయం పేరుతో ఏలుక పాషాణం యిచ్చిందని, దానితో రసూల్ బీ మరణించిందని, ఆమెశవం ఖననం గావించబడిందని, కాని అబ్దుల్లాయింటి ప్రక్కవాడైన బాషాసాహెబ్ ఫిర్యాదుపై రసూల్ బీ శవం 14 తేది తాలూకా మేజస్ట్రేటు సమక్షంలో బయటకుతీయబడిందని, విచారణలోవిషప్రయోగంతోరసూల్ బీ హత్యగావింపబడినట్లు తేలిందని, మీరాబీ 15 తేది అరెస్టు గావింపబడిందని తెలుస్తున్నది.

లేనట్లు పోలీస్ కేసుపెట్టింది. ఇది వుద్దేశ్యపూర్వకమైన హత్యకాదని భావిస్తూ, జడ్జి పై శిక్ష విధించారు. ఈ సందర్భంలోనే యితరులను కొట్టినందుకు పోలయ్యకు రెండు సెక్షన్లక్రింద ఒక్కొక్క సంవత్సరం, ఆరుమాసాలు శిక్ష విధిస్తూ, అన్ని ఏకకాలంలోనే అనుభవించవలసినట్లు తీర్పుచెప్పారు.

### కోలగొట్ల స్త్రీ హత్యానేరంలో యావజ్జీవ శిక్ష

ఆత్మకూరు తాలూకా కోలగట్ల హరిజన స్త్రీ చిరమ్మను హత్యచేశాడని కొండోలు నాగయ్యమీద పెట్టబడినకేసును, జిల్లా సెషన్సుజడ్జి విచారించి, ముద్దాయికి యావజ్జీవ శైదు విధిస్తూ, 20 తేది తీర్పు చెప్పారు.

చిరమ్మకు ముద్దాయి నాగయ్యతో అక్రమ సంబంధ ముండినదని, ఆమె తిరుపాలయ్య అను అతనిని వివాహమాడి మద్రాసులో వుంటూ, కాన్పునిమిత్తం తల్లిగారింటికి వచ్చివుండినదని, కాన్పు అనంతరం తిరిగి వద్దకు పోవద్దని, తనమాటను త్రోసివేస్తే హత్యచేస్తానని నాగయ్య చిరమ్మను బెదిరిస్తుండి, 6-5-60 తేదీ చిరమ్మ బావికి పోయి వస్తుండగా, నాగయ్య ఆమెను కత్తితో పొడిచి హత్యచేశాడని ప్రాసిక్యూషన్ కథనం.

తాను హత్య చేయలేదని ముద్దాయి కోర్టులో నిరాకరించాడు. ప్రాసిక్యూషన్ కేసును రుజువుచేయగలిగిందని అభిప్రాయం వెలిబుచ్చుతూ, ముద్దాయి ఆవేశంలో హత్యకు పాల్పడినందువల్ల, హాతికేల్ల యుపకి ప్రైందువల్ల మరణశిక్ష విధించడంలేదని న్యాయమూర్తి తనతీర్పులో వుదహరించారు.

### రివిన్యూవారి క్రీడలు

రివిన్యూశాఖ సాంవత్సరిక క్రీడోత్సవాలు 24 తేది మ. 3 గంటలకు కలెక్టరు శ్రీ సి. మురహరిరావుగారి అధ్యక్షతన జరుగుతవి. మురహరిరావు గారి సతీమణి బహుమతి ప్రదానం గావిస్తారు.

### నెల్లూరు బజారు

నెలగోలకులు క్రొత్త ధాన్యం పుట్టి రూ 390 ల నుండి రూ 395 ల వరకు వున్నది. అదే గత సంవత్సరం యీ సమయంలో పుట్టి రూ. 350 లు మాత్రం వున్నది.

## నీటిమట్టం

| | |
|---|---|
| నెల్లూరు ఆనకట్ట పైన | 0. 10 అ. |
| సంగం ఆనకట్ట | 0. 50 అ. |
| నెల్లూరు చెరువు | 13. 10 అ. |
| కనిగిరి రిజర్వాయరు | 14. 30 అ. |
| సర్వేపల్లి ,, | 4. 80 అ. |

---

## భావ తరంగాలు

(మొదటి పేజీ తరువాత)

వార్త ఆధారంలేనిదైనప్పుడు, రాను రాను కూడా నిరాధారమైనదిగానే వుంటుంది. ఇంతవరకూ ఏనాడు తేల్చవలసింది అఖిలభారత కాంగ్రెస్ కార్యవర్గం. అది యీ వెలాఖరున సమావేశం కాబోతున్నది.

*

సత్యనారాయణరాజుగారి మూలంగా లోగడ జరిగిన పరాభవాన్ని శ్రీ నీలం సంజీవ రెడ్డిగారు మరచిపోలేదంటున్నారు. ప్రతీకారానికి అవకాశం కొరకు ఎదురుచూస్తున్న సంజీవరెడ్డిగారికి సుబ్బారెడ్డిగారి వ్యవహారం ఒక సదవకాశాన్ని కల్పించిందని, ఎన్నికల సంఘం ఎన్నికను రద్దుగావించగలదని వారు నమ్మకంగా చెప్పారని, రాజగోపాలన్ గారి విచారణకూడా దానికి అనుకూలంగానేవుండి వుందని, అందువల్ల ఎన్నిక తిరుగా వస్తుందని విశ్వసించుటకు అవకాశం కలుగుతున్నదని రాజకీయ పరిశీలకులంటారు. ఎన్నికలసంఘం ఎన్నిక రద్దుకావడం, రద్దుకాకపోవడం ఎట్లున్నా, సంజీవరెడ్డిగారు ప్రస్తుత మంత్రివర్గానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారనేది యదార్థమే నంటారు. ఎన్నికలసంఘం గత ఎన్నికల సందర్భంలో సత్యనారాయణరాజు ప్రభృతులతోవుండిన శ్రీ బ్రహ్మానందరెడ్డి, ఇప్పుడు వారికి అనుకూలంగాలేదని, సంజీవరెడ్డిగారి మంత్రివర్గ వ్యతిరేకోద్యమానికి యిదే నమ్మదగిన సాక్ష్యాధారమని అంటారు.

రాష్ట్రకాంగ్రెస్ ఎన్నికల సంఘం ఎన్నిక విషయమై సుబ్బారెడ్డివర్గంవారు హైకమాండుకు ఫిర్యాదు చేస్తే, రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయాలలో కలతలు రేపుతున్నాడని కాంగ్రెస్‌అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డిగారిమీద సత్యనారాయణరాజుగారు హైకమాండుకు నివేదించాడని చెప్తున్నారు.

'అధికారంలో లేనివారు పోటీకి సిద్ధపడితే, అధికారంలో వున్న మేము తీసిపోతామా' అనే ధైర్యంతో సత్యనారాయణరాజు యీ సమస్యను చూస్తున్నట్లున్నది. రాజా దేనికైనా ఘటనాఘటన సమర్థుడు. మొత్తానికి ఎన్నికల సంఘం ఎన్నిక తిరుగా వచ్చినా రాకపోయినా, ఆంధ్రలో కాంగ్రెస్ వాదులు రెండుగా చీలిపోయారు. కలతల్వాల ప్రకోపణ కనబడుతున్నది. ఒకరొకరను దెబ్బతీసుకొనే దంలో ఎందుకైనా వెనుతీయని సూచనలు గోచరిస్తున్నవి. రాజా—రెడ్డి వివాదం ఇప్పుడు సమసిపోకపోతే, 1962లో కాంగ్రెస్ భవిష్యత్తు అంధకారమే అవుతుంది.

---

## వార్తలు—వ్యాఖ్యలు

( 2వ పేజీ తరువాత )

గాని, ఉద్యోగాల విషయంలోగాని పడుతున్న బాధలు వర్ణనాతీతం. అందువల్ల అల్ప సంఖ్యాకవర్గాలపట్ల ఆయా ప్రభుత్వాలు శ్రద్ధ వహించి వారికి కొన్ని సదుపాయాలు కల్పించడం వారిధర్మం. శ్రీ దేశ్‌ముఖ్ సలహా మేరకు, అల్పసంఖ్యాక వర్గాలకూడ ఆయా ప్రాంతాల ప్రాంతీయ భావాలు నేర్చుకోవడం కూడ అత్యవసరం.

---

## ఇదీ లోకవృత్తం

(3.వ పేజీ తరువాత)

వ్యాపారాలు తేస్తూంటే, వదలిపోయి, బెల్జియన్లు కాంగోను స్వతంత్రం చేస్తామనుకున్నారు. కాసావుబూ కార్యక్రమంవల్ల యొక్కడ లేని అల్లరులు మొదలైనవి. బెల్జియన్లు తిరిగి కేసారి కట్టకట్టుక పోదామనుకున్నారు. కాని లుముంబా ఒక అఖిలకాంగో ప్రభుత్వాన్ని స్థాపించి రాజ్యం చేబట్టబోయే సమయంలో తెగదృష్టికలిగిన కాసావుబూను బెల్జియన్లు మచ్చిక చేసినారు. అందువల్లనే స్వతంత్రోత్సవ సమయాన లుముంబా బెల్జియం పూర్వ చరిత్రమంత్రివ్యి కాంగోలో దానిపెత్తనాన జరిగిన ఘోరాలను మరువరానివని వర్ణించాడు. తర్వాత, మర్యాదకు లాంఛనప్రాయంగా పర్దుకుని మాట్లాడినాడు.

లుముంబా (కాంగో ప్రధాని) చరిత్ర కూడా వినదగినదే. కాంగోలో జాతీయ నాయకుడనదగిన మనిషి యితడొక్కడే. దేశానికంతా ఒక కేంద్రప్రభుత్వం కావలెనని ఈయనవిశ్వాసం. విద్యాభ్యాసం క్రైస్తవాలయాల ఆధ్వర్యాన నడిచిన విద్యాలయములలో జరిగింది. పిమ్మట తపాలాశాఖలో ఒక బెల్జియన్ కార్యాలయంలో జరిగింది. తపాలా గుమస్తాగా చేరిన ఒకమాసానికి యితడు కృష్ణ జన్మస్థానంచేరెను. 2,520 డాలర్ల తపాలా ద్రవ్యాన్ని మింగెనని యితడిపై ఆరోపణ జరిగెను. 1957 లో విముక్తిపొంది, సారా భట్టీవ్యాపారంలో ద్రవ్యం గడించి, పంతన్నంగా రాజకీయరంగంలోకి దుమికినాడు.

ఈయన రాజనీతి ఎట్టిది? తెగల, మూకాల పెత్తందార్లు అధికారాలకు స్వస్తివాచకం చదువవలెనని యీయన పట్టుదల. అందువల్ల తెగదృష్టికి బలంగల్గించే రెండవకాసవుబూను తీసికేసే ఆలోచన యీయనకుందేమో. బెల్జియన్ కంపెనీలను జాతీయం చేయుననీ, విదేశీ పెట్టుబడికి ప్రోత్సాహమిస్తుననీ ఆయన ప్రకటించెనుగాని బెల్జియన్ వ్యాపారులు, పారిశ్రామికులు తీసైనంతద్రవ్యాన్ని ఆవలకే తీసుకపోయినారు; ఈయనధాటిని తప్పించుకోడానికై కంపెనీలరిజిస్ట్రేషన్ బెల్జియంలోకే మార్చి వేసినారు. ఈయన 'సోషలిస్టు' గనక పబ్లిక్-పారిశ్రామిక ప్రముఖులు ఈయనను నమ్మరట. యీయన ఉంక్రియా (ఘన) వలె, నెహ్రూ (ఇండియా) వలె ప్రపంచరాజకీయాలలో తటస్థుడని పేరు.

లుముంబా మంత్రిమండలిలో 36 గురు చేరిరి. వీరిలో కేవలం తెగమనిషి అనదగిన వానిమొదలు పచ్చి కమ్యూనిస్టు అనదగిన వానివరకూ అన్ని రకాలవారూ వుండిరి.

ఇదీ చరిత్ర. మున్ముందు ఏమవునోచూడవలసియున్నది. 'కటాంగా గోవులక్షీరాన్ని లుముంబా సర్పములు పితుకునా' అనే ధోరణిలో కటాంగా విద్రోహులు మాట్లాడుతున్నారట. రాగిగనులకు కటాంగాప్రసిద్ధి. నూటికి 60 పాళ్లు కాంగో దేశాదాయం ఆ సీమనుంచే రావలెను. ఇక్కడనే పుట్టింది పుండు. దీనిని పెద్దదిచేయడానికి పనుకట్టిన శ్వేతముఖులున్నారు. ఈ సందడిలో, అల నాడు గణేంద్రునికి మోక్షమిచ్చిన విష్ణుమూర్తి కంటె ఘనంగా తన్నుతాను లోకం పాడు కొవలెననే తలంపుతో ష్రూషేవ్ కాంగో స్వాతంత్ర్య సంరక్షణకు తాను కంకణబద్ధుడని ప్రకటించెను.

కాంగో ఒక్కదెబ్బన ప్రపంచసమస్యగా పరిణమించింది.

---


## నెల్లూరు లైరు డీలర్సు సిండికేటు
## నెల్లూరు
## ప్రకటన

ప్రస్తుతం టైర్లకంపెనీలు ప్రతి డీలరుకు యిచ్చు టైర్లు చాల తక్కువగాను మన జిల్లాకు చాలినంత లేనందునను పదరా కొద్ది పాటి టైర్లను సక్రమముగా పంపిణీచేయు సదుద్దేశ్యము గలవారై "నెల్లూరు టైరు డీలర్సు సిండికేటు" అను నొక సంస్థ నేర్పరిచి యున్నారు.

నెల్లూరులోనుండు ప్రతి లారీ/బస్సు యజమానులు క్రింద నుదహరించిన సిండికేటు షరత్తులకులోబడి వారికి కావలసిన టైర్లకు అర్జీ దాఖలు చేసుకోవచ్చును. అర్జీ నమూనా ప్రతి టైరుడీలరువద్ద దొరకును. అర్జీ పూర్తిచేసి డీలర్లవద్ద యిచ్చిన అవి సిండికేటుకు చేరగలవు.

(1) ప్రతిఅర్జీదారుడు తన లారీ/బస్సు రిజిస్ట్రేషన్ ఏనాటైనప్పటికి నెల్లూరుజిల్లా R. T. A. వారివల్ల పర్మిటు పొంది యుండవలయును.

(2) టైరు యిచ్చు కాలమందు లారీ/బస్సు Fitness Certificate పొంది యుండవలయును.

(3) ప్రతి అర్జీదారుడు తన అర్జీతోటి రూ. 10/- లు రిజిస్ట్రేషన్ ఫీజుక్రింద చెల్లించి రసు రశీదును పొందవలయును.

(4) టైర్లకంపెనీలనుండి నేరుగా టైర్లు పొందగలిగినవారి (Fleet Owners) అర్జీలు అంగీకరించబడవు.

(5) సిండికేటు మెంబర్లు తమకు కేటాయించిన సిండికేటులో సహాయముచేయుకొను లారీ, బస్సు యజమానులకు టైర్లు సప్లయిచేయ కృషిచేయగలదు. కాని నిర్దుష్టమైన హామీగాని, బాధ్యతగాని తీసుకొనజాలదు.

లారీ/బస్సు యజమానులు సిండికేటులో సహకరించి యీక్లిష్ట పరిస్థితిని యెదుర్కొనగలరని విశ్వసించుచున్నాము.

—డి. శ్రీనివాసులురెడ్డి,
ప్రెసిడెంటు.


---


## ధర్మవరం డి॥ ము॥ కోర్టులో

O. S. 96 of 59. E. P. 63 of 60.

దండు శివారెడ్డి S/o మలిరెడ్డి—కాకసముద్రం } —అర్జీదారు.

కోనపల్లె రామిరెడ్డి S/o పెద్ద నరసింహ్మారెడ్డి - నల్లమాడ —రెస్పాండెంటు.

పై అర్జీదారుడు జప్తీకాబడిన ప్రతివాది చరాస్తులను యేలమునకు కోరినాడు. ఆక్షేపణలు వున్నయెడల 30-7-60 లోపల తెలుపుకోవలయును.

—వి. రామచంద్రరావు—అర్జీదారువకీలు.


---


## ఒంగోలు డి॥ ము॥ కోర్టులో

S. C. 501 of 58. E. P. 168 of 59.

కానిశెట్టి వెంకటసుబ్బయ్య —D. H. R

తన్నీరు కొండయ్యవగైరాలు —J. Ds.

ప్రతివాద్లు తా॥ వేలము కావలసిన స్థిరాస్తి వివరము:- పంతినూతలపాడు స. రి. ఇలాకా కొండెపు గ్రామంలోని (1) స 403 రు పట్టా సర్వే స 498 రు యి 6-60 ట్లలో యి 0-44 ట్లు మాగాణిభూమి. సర్కారుపాటు రూ. 450/- లు (2) స 146 రు పట్టా దాఖలా సర్వే స 34 ను యి 18-64 ట్లలోని యి 9-60 ట్లులో 3-వ భాగం యి 0-87 ట్లు మెట్టభూమి. సర్కారుపాటు రూ. 250/- లు. వేలము వాయిదా 1-8-60 తేది. ప. కీ. 8-8-60 తేది.

—ఎస్. శ్రీనివాసులు-డి. ప్లీ. వకీలు.


---


# దీర్ఘరోగ వైద్యసలహా

పక్షవాతము, రక్తపోటు (Blood pressure), అన్నిరకముల గుండెజబ్బులు, బొల్లి, మూర్ఛ, కడుపునొప్పులు, తలనొప్పులు, మధుమేహము (Diabetes), బోదకాలు, కాళ్లలెనలు, పగుళ్లు, (Corms & Fissures) మూత్రాశయములో రాళ్ళు, ముట్టుకడుపునొప్పి, తెల్లబట్ట, బహిష్టుఆగిపోవుట, చెవుడు, జలోదరము, సియాటికా నరము, నరములకుసంబంధించిన అన్నివ్యాధులు, చుండు,బట్టతల, పాండువు, నిద్రలేకపోవుట, గజ్జెరియా, సవాయి, కామెర్లు, మలబద్ధము, అజీర్ణవ్యాధులు, క్షయవాతము, కంటిజబ్బులు, పిచ్చి, వుబ్బసం, సంతానము లేకపోవుట, నపుంసకత్వము (ఏ వయస్సులో వచ్చినా గ్యారంటీగా నయముచేయబడును.) పురుష ఆవయవములకు సంబంధించిన అన్ని వ్యాధులు పూర్తిగా నిర్మూలింపబడును.

మొల్లలు (Piles), ఆసనభగంద (Pistula) కంటిశుక్లము (Premature Cataract), టాన్సిల్స్, ఎడినాయిడ్సు, కంతులు, వరిబీజములు, మొదలగునవి ఆపరేషన్ లేకుండా నయముచేయబడును. మద్రాసు - రాయవెల్లూరు మొదలగు పెద్దపట్టణములందు నయముగాని ఏ మొండివ్యాధులైనను పూర్తిగా నిర్మూలింపబడును.

ఈ నెల 25, 26, 27 తేదీలలో నెల్లూరు ట్రంకురోడ్డులోని "హోటల్ అజంతా", రూము నెం. 2 లో మా సలహా పొందండి.

—డాక్టరు జి. రాధాకృష్ణమూర్తి - (దీర్ఘరోగాల స్పెషలిస్టు.)



# వ్యవసాయ సోదరులు గమనించదగును

రాలికంపెనీవారి సుప్రసిద్ధ రసాయన యెరువులు - వరి - మిర్చికి ప్రత్యేక మిశ్రమాలు - చిలియన్ నైట్రేట్ తదితర యెరువులు - తెగుళ్ళకు - చీడలకు "స్ప్రే" మందులు మీకు అందించగలము.

—— సూపర్ ఫాస్ఫేట్ కూడా అమ్మబడును

చెన్నారెడ్డి చెంచుకృష్ణారెడ్డి అండ్ సన్సు,

బొగతోట (క. వి. ఆర్. బ్రదర్స్ ప్రక్కన) నెల్లూరు

## కంప్రెషర్ అమ్మకం

***

హో టాంటల్ ఇంగర్ సాల్ బ్రాండు ఏర్ కంప్రెసర్. 210 C. F. T. Per minute Preasure up to 100 lbs per square inch. స్టీం యింజన్లకు, యింజన్లకు అనుకూలంగా వుంటుంది. యెలక్ట్రిసిటీతో కూడ నడుపుకోవచ్చు. మంచికండిషన్‌లో వున్నది.

—అల్లూరు ఆదిశేషారెడ్డి,
నరశింగరావుపేట—గూడూరు.
టెలిఫోను : 52.



## ఏజంట్లు కావలెను

ఆకర్షణీయమైన డిజైనులలో మా ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. మంచి కమీషన్. వివరాలకు 25 న. పై. స్టాంపుతో వ్రాయండి.

AJANTA ART CALENDAR Mfg. Co.,
P. B. 255 - 17, Godown St., Madras-1.



## భూములు ఏలం!

* * *

వి. ఆర్. కాలేజి కమిటీవారు, శేటు శ్రీ మాచవోలు రాఘవయ్యగారి 20–11–1917 తేదిగల వీలునామా మేరకు వారికి సంక్రమించిన కోడూరు, ఈదూరు, తోటపల్లి గ్రామములోని షుమారు యు 19–60 ట్లు మాగాణి భూమినిన్ని, కోడూరు, ఈదూరు గ్రామములలోని షుమారు యు 24–78 ట్లు మెట్ట భూమినిన్ని 31–7–60 తేది పగలు 9 గం॥కు వి. ఆర్. కాలేజి హైస్కూలులో బహిరంగ వేలములో హెచ్చుపాటదారుకు జిల్లా కోర్టు వుత్తరువుకు లోబడి విక్రయించబడును. వివరములు హెడ్‌మాష్టరువారి వద్ద తెలుసుకొనవచ్చును.

—మేనకూరు ఆదిశేషారెడ్డి,
సెక్రటరి — వి. ఆర్. కాలేజికమిటి
నెల్లూరు.






పెన్‌కార్నర్, నెల్లూరు



## అనంతపురం డి॥ ము॥ కోర్టులో

S. C. 98 of 56. E. P. 39 of 60.

నల్లాని తిప్పన్న ... —వాది.
పిడుగు వెంకటప్ప ... —ప్రతివాది.

వేలముప్రకటన:-

ప్రతివాదియొక్క షెడ్యూలు జమీన్లు 16–9–60 తేది పగలు 11 గం॥ లగాయతు పై కోర్టువారి యెదుట వేలము వేయబడును.


—: షెడ్యూలు :—

అనంతపురం రి. స. రి. డి. లో చేరిన చిన్న బలాలపురం గ్రామ పొలం జమీన్లు:-

| వివరం: | బాబు: స. నెం. | విస్తీర్ణం: | తరం: |
|---|---|---|---|
| ఖర్జూరు కుష్కి: | 267/3 | 8–14 | 2–1–0 |
| ,, ,, | 263/1 | 0–34 | 0–1–0 |
| ,, ,, | 263/2 | 12–66 | 3–3–0 |
| ,, ,, | 265 | 13–60 | 3–6–0 |

1/3 భాగం మున్నష్టం.

—గార్లదిన్నె శ్రీరాములు—వాదివకీలు.


చిత్రసమీక్ష

## ఆద్యంతం ఉల్లాసం కల్గించే హాస్యచిత్రం

# ★★ దేవాంతకుడు ★★

ఆనాదినుంచి మానవుడు కలలు కంటూనే వున్నాడు. కలలుకనడం మనకందరికీకూడ చేతనవును. కాని ఏకొద్దిమందికో కమ్మని కలలు వస్తుంటాయి. అలాంటివారిలో మన దేవాంతకుడికే పైచేయి.

దర్శకులు సి. పుల్లయ్యగారి హస్తవాసి, సదాశివబ్రహ్మంగారి కలంబలము, రామారావు, కృష్ణకుమారీల ఆకర్షణీయమైన అభినయంకలిసి ఒక చక్కని ప్రహసనకలను వెండితెరపై కమ్మనికలగా రూపొందించాయి.

**రసిక్**

వున్నదిలేనదీ మేనంటే, చిత్రం చూస్తున్నంతసేపూ, మనముకూడ కలకనడము లేదుగదా అనిపిస్తుంది. రెండవఆటకు వెళ్ళినవారు మాత్రం అమాదిరి ఫీల్ కాకపోరు.

సుందరం ఆదర్శవాదియైన యువకసంఘసేవకుడు. మీనాక్షీఅందాలరాసి, పంతన్నని కూతురు. నాటకరంగం వారిరువురిని దగ్గరకు చేరుస్తుంది. స్నేహం ప్రేమగామారి, ప్రేమ కొద్దిరోజులలో పరిణయంగా పరిణామమందుతున్న సమయంలో, ముసలాయైనాసరే కోటీశ్వరునికే పిల్లనివ్వాలనన్న సంకల్పంగలతండ్రి అడ్డుపడి, పెండ్లిపెటాకులు చేసి, సుందరాన్ని చావతన్నించి కుమార్తెనలాక్కెళ్ళి లాకప్పులో వుంచుతాడు. ప్రేమించిన పెండ్లాడినభర్త చావుబతుకులమీద వున్నాడని తెలుసుకొన్న మీనాక్షీ కాలువలోదూకి జాడతెలియకుండా కొట్టుకపోతుంది. ఆసంగతి తెలుసుకొన్న సుందరం మరింతనీరసించి, తనకున్న ఒక్కబక్కఎద్దును (అప్పన్న) గోదానంకింద బ్రాహ్మడికిచ్చేసి ఠపీమనిచస్తాడు. చావడు—చచ్చానని అనుకుంటాడు. అతన్ని యమదూతలు నరకానికి లాక్కెళ్తారు. అక్కడినుంచి వరుసగా యమలోకం, కైలాసం, ఇంద్రలోకం, వైకుంఠం వగైరాలన్ని షికారుకొట్టి, ఆయాదేవుళ్లందర్నీ ఆంగ్లవాగ్ధాటితో, రాజకీయాలతో, ఎత్తుకుపైఎత్తులతో, అనర్గళోపన్యాసాలతో చిత్తుచేసి ఇంద్రలోకంలో కలుసుకొన్న ప్రియురాల్ని వెంటబెట్టుకుని వైకుంఠానికితీసుకెళ్లి విష్ణువును ప్రసన్నంచేసికొని ప్రేయసిని ప్రాణాలతో తిరిగితెచ్చుకొని భూలోకానికి చేరబోయేసరికి — కల కలగా ఎగిరిపోతుంది. తాను తనమంచంమీద వుంటాడు. ఈలోపల మీనాక్షీ దొరకడం, ఇంటికి తేబడడం, చాలప్రమాదంలోవుండడం మున్నగువిషయాలు తెలుసుకొని ఆమాంతం పరుగెత్తివెళ్ళి తన ప్రేమసంకేతం — చిట్టిచిలకమ్మోగించి ఆమెను దక్కించుకొంటాడు.

స్థూలంగా యిదీకథ. బెంగాలీమూలమైనా తెలుగుతనం పదహారణాల వుట్టిపడుతుంటుంది చిత్రంపొడుగునా (తెలుగువారి మెండిపట్టుదల, గోంగూర యిత్యాదులతోసహా). కథచాల అసహజవిషయాలతో కూడుకొన్నందువలన, పున్నంతలో దర్శకులు, నటులు చాల పాటుబడ్డారు, ఫలమూదక్కింది. ఎక్కడా సమ్మెన్స్ చెడిపోకుండ, కథాగమనానికాటంకాలు కలిగే సన్నివేశాలు రాకుండా, పుక్కిటిబిక్కిరయేలానవ్విస్తూ కథ, కథతోపాటు కలకూడ ఏదో కలలలోకానికి ప్రేక్షకుల్ని తీసుకెళతాయి.

తెలుగులో వ్యంగ్యరచనలు తక్కువ. Paradye విలువ తెలిసినవారూ మనలో అరుదు. అందునా, తెలుగుసినిమాకథలో కలాతోకలేని సన్నివేశాలేకాని, పటిష్టమైన వ్యంగ్యరచన ధ్వనిపూరితమైన మాటలు (Dialogues) చాలఅరుదు. అటువంటిసందర్భంలో కథాకథనవిషయంలో, దేవాంతకుడు చిత్రం ఒక క్రొత్తబాటను వేసిందని నొక్కిచెప్పవచ్చు. ముఖ్యంగా దేవాంతకుని దర్పట చ్చట వెలువరించే కుందీర్ఘమైన ఉపన్యాసాలు ఒకవైపు చురుగ్గా, మరోవైపు కరుగ్గావుండి చిరకాలం జ్ఞాపకముంటాయి. యమధర్మరాజు రాజ్యాంగాన్నే తలక్రిందులచేసినప్పుడుగాని, కైలాసంలో శివుణ్ణి, విష్ణువుకు తనకేసు రెకమెండ్ చేయమని అర్థించినప్పుడుగాని, ఆటంబాంబులశ్రవస్తితో ఇంద్రాదుల్ని హడలగొట్టించినప్పుడుగాని, రాక్ ఎన్ రోల్ నృత్యాలలో రంభాదులను తలవంచుకొనేట్లు చేసినప్పుడుగాని, విష్ణువునుచూడగనే ఏకద మ్మున కాంతాకారంమంచి సంభవామి యుగే యుగే వరకు, తనపాటకాల ఎక్స్పీరియన్స్ అంతా కుమ్మరించినప్పుడుగాని, సావిత్రి సత్యవంతులకథకూ తనపనికీ రాకచక్యంగా ముడిపెట్టి ప్రేయసిని ప్రాణాలతో పొందినప్పుడుగాని సదాశివబ్రహ్మంగారి కలం ఉరుకులతో, చురుకులతో పరుగులెత్తి గిలిగింతపెట్టింది. ఈచిత్రంలో ఆయన సున్నితవిమర్శలకు గురికానిదంటూలేదు. ఇరాకమెటాక్స్, కస్టమ్స్ఆఫీసు, క్రిమినల్ కోడ్, ఆటంబాంబులు, హీరోషిమా, బర్త్‌కంట్రోలు, రికమెండేషనులు, రాక్ఎన్‌రోల్లు, అంగుష్ఠిల గోంగూర, పంచశీల- ఒకటేమిటి,

—కొరవ 10 వ పేజీలో

## 'నాగార్జున' లోకి నాగేశ్వరరావు ప్రవేశం

ప్రతిభావంతుడైన తెలుగునటుడు, చిత్ర రంగంలో గౌరవ పాత్రుడు, విద్యాదాత అయిన శ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారు, మద్రాసు అడయారులో క్రొత్తగా నిర్మించుకున్న "నాగార్జున" లోకి ఆషాఢ బహుళ విదియ అమృత ఘడియల్లో ప్రవేశించారు. ఈ సందర్భంలో 10 తేది రాత్రి శ్రీ నాగేశ్వరరావుగారు తన మిత్రబంధు అభిమానకోటికి కమ్మని విందుబెట్టి, ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ గారి ఘనమైన షెహనాయ్ సంగీతం వినిపించి, అందరి శుభాకాంక్షలు, ఆశీర్వాదాలు పొందారు.

నాటక సమీక్ష

## మంచికథతో ప్రణాళికపట్ల ఆసక్తికల్గించే నాటిక

# **** బంగారు భూమి ****

**భద్రం**

అపూరి పక్కగా వంకరటింకర గీతలా వుండి ప్రవహిస్తోందే, పులివాగు, అది నిజంగా పెద్దపులేనుమండీ. ఎప్పుడుకాస్త ఖలంచిక్కుతుందా, ఊరినిమింగేద్దామా అని ఎప్పుడూ కనిపెట్టుకొనివుంటుంది. పులివాగుమీద ఆనకట్టకట్టవచ్చు. కడితే వరదలభయం వుండదు. చాలాభూమిని సాగుకు తేవచ్చుకూడా. అయితే ఆనకట్టకట్టవలసిన స్థలంగల ఆయన బతిమాలినా, బెదిరించినా అభూమిని యిచ్చే పరిస్థితిలోలేదు. ఎందుకని? ఏంలేదు. యిస్తే అందరూ బాగుపడిపోతారు. అందరూ బాగుపడితే తనకేంవస్తుంది? ఏంరాదు. పైపెచ్చు కుట్రలతో, కుతంత్రాలతో తాను యిప్పుడు సంపాదించుకొన్న అధికారం, ప్రాబల్యం అంతా పూడ్చిపెట్టుకుపోతుంది.

పులివాగు ఒక్కటేకాదు అపూరిసమస్య. ఊళ్లో అనుక్రతిఅంటూలేదు. ఊళ్లోకి సరైన రోడ్డులేదు. సహకారసంఘం కూడాలేదు. అందుచేత, ఆకస్మాత్తుగా ఏజబ్బుయినా ముంచుకొస్తే, అపూరివాళ్ళకి చావుతప్పదంలేదు. ఎంతకష్టపడినా, ఎంతసంపాదించినా ఋణాలబాధ తప్పదంలేదు. అయినా సైన వేరొకన్న ఆసామి, అతని మద్దతుదార్లు పై అని ఒక్కమాట అనివుంటేచాలు, అపూరికి రోడ్డువచ్చేది, రూరల్ బ్యాంకు వచ్చేది, ఆసుపత్రి వచ్చేది. కాని వాళ్లెందుకలంటారని? అంటే ఊరంతా బాగుపడిపోదూ!

పులివాగు ఆనకట్ట కట్టవలసిన భూమిగల ఆసామి వున్నాడే, ఆయనకు ఆ భూమి (పదెకరాలు) వరకట్నంగా దొరికింది. ఆయన పేరు వీరన్న. ఆ వూళ్లోకల్లా పెద్దకుటుంబములో పెద్దకొడుకు. ఎప్పుడూ మక్కువచిందులాడే కోపం ఆయన రెండోభార్య. మంచిదీ, మగని ప్రేమించేదీ, కుటుంబ గౌరవాన్ని కాపాడాలని కోరేది, అందరి శ్రేయస్సును వాంఛిచేదీ ఆయన మొదటి భార్య లక్ష్మికన్నా రెండోభార్యకే వీరన్నమీదఎక్కువ అధికారం.

ఇద్దరు తమ్ముళ్లు, వీరన్నకి. పెద్దవాడు గోపన్న బి. ఎస్‌సి. (ఎజి). తాము బతకాలి ఇతర్లని బతకనివ్వాలి, ఇతరులు బతికేందుకు కావాలంటే కొంతసాయం, త్యాగంకూడా చేయాలి అంటాడు గోపన్న. గోపన్న ఇలా అంటుంటే ఔను నువుండీ మీరే ఆలోచించండి అంటుంది లక్ష్మి. మాదరాకాయాలా ఆలాచేయరా అంటాడు తండ్రి మాదన్న. జాగ్రత్తసుమా, పారకాటున ఆలాచేసేవు ఆంటాడు పిల్లనిచ్చిన మామ ధర్మయ్య. పేరుకుమాత్రం ధర్మయ్య. రెండో తమ్ముడు రామన్న ఇలా ఏదీ అనడు గాని పెద్దన్నయ్య చెప్పిన పనులుమాత్రం చేస్తుంటాడు. అవి చిన్నన్నయ్య చెప్పినపనులకు వ్యతిరేకం అయినాసరే.

—కొరవ 9 వ పేజీలో

# ★ శివారెడ్డి పద్యాలు ★

### రైల్వే, తంతి-తపాల సమ్మె

మన తపాల తంతి పడిగట్టి కూర్చుంది
రైల్వేవాళ్ళు కేము రచ్చగుంది
చదువుకున్న వార్ళు సంసారిన్యాయంలా
సమ్మె కేస్తె తప్పు చాలమున్నా.

జీతాలం కాలకుంటే
నైకరముగ అడుగవచ్చు దాతో కాపితే
నే తీర్మానము కేయుచా
ఓ తంతితపాల; దంతో వారెగదేంటి?

పగలు రెయ్యి కష్టపడికైతు పనిజేస్తె
కూలిగిట్టదంల చాలదంగా
నీకపట్టునుండి నీవిట్ట పెలవిస్తె
పలుటుగాడు కోర్కు సాగవోదు.

కలువు కాటకాలు, కాదన్న పోలీసు
వారికంటె, అయ్యవార్లకంటె,
రవన్యకంటె ఎన్ని కట్లామీతితాలు
పెంచివారు వద్దు పెనుగులాట.

ఉద్యోగస్తులకు రాష్ట్రీకరించి
నాతిలోకించి లోకుడాచె
పూటకుల్ని నమ్మి గవర్నమెంటు పెంటిస్తె
పోరుకు రెట్టి, దేవుడో త్యాగోడు.

ప్రాణలొడుతారు. ప్రాణాలందిస్తారు
నాకరచ్చదాక కాతిపోవ,
యుస్నేటు పైకి యెక్కి దేకడువండి
యొటురుదిరుగుతారు యిదోక తెగులు!

తిండి, బట్ట ప్రతిది తిరకంగ రావాలి,
శరలు పెరగరాదు ధాన్యమునకు
పెట్టుబడిని స్కేళ్ళు పేమెంట్సు పెంచాలి
ఏమిన్యాయమండి? ప్యాయులార!

ఈపరిస్థితుల్లో యిరకైన సమయంలో
నమ్మికించకో నది సమ్మెకేస్తె
సమ్మె జేసివారు సాధించేదేమండి?
మానుకోండి మనసు మార్చుకోండి.

రాష్ట్రపతి ప్రసాదు బండెయ్యసాగాదు
తండిఉండు పెద్దలు తర్కునొతికె
సమ్మెసాగపోదు ప్రైవేటుగుండండి
వీపులిరిగిపోద్ది విషయమేరు.

(సమ్మెకు ముందు వ్రాసిన పద్యాలివి —సం.)

## నాటకసమీక్ష

(కి.వ పేజీ శొరవ)

ఇక్కడున్నస్త్రే ఇక కలకాలమూ అభూరు వరకంగానే ఉండిపోయేదీ, లేకపోతే స్వర్గ రుల్లంగా మారేదీ, వీళ్ళేమల్లో వున్నది, వీళ్ళ చేతులమీద ఆధారపడి వున్నది.

తంచవర్ల ప్రజానీకలూ, వాటిల్లో ఆంత ర్యాగమయిన సమాజనికాస కార్యక్రమాలు సృష్టించి సంకల్పించిన నవభమాజంలో వ్యక్తి సమష్టి విధులను, శా ర్య తి ల ను ఆధారం చేసుకొని శ్రీ గిడ్డలూరు గోపాలరావు వ్రాసిన నాటకం 'బంగారుభూమి'కి ఇదే కథారంభ పరిస్థితి. ఈ పరిస్థితిలోంచి, ఉద్యోగమూ జేయమా కలిగిన సంఘటనల పరంపరను సృష్టించి, వారువ్రాసిన నాటకాన్ని మొన్న తెల్లారులో జరిగిన ప్రజానీకల పచ్చారంలో ఇప్పగిత ఆర్ట్సువారు ప్రదర్శించారు.

ఇప్పాలీకా ప్రదారం ప్రధానోద్దేశంగా నా ట కా లు వ్రాయాలనుకొన్నవారి కృషి సామాన్యంగా నే ప ల ం కొంత ఇప్పారం చేయడంలోనే, తే క పో తే ఒక నాటకం వ్రాయడంలోనే పరమ ప్రమపుతుంది. మొదటి తిరహా నాటకాల్లో కొన్ని పాత్రలుంటాయి. వార్లు ఒకొక్కోక్కళ్ళు ప్రజానీకలోని వివిధ అంశాలనూ అంకాలనో సహా చెప్పకొంటూ మూడు అంకాలు గడిపేస్తారు. వాళ్ళ పాపూ స్యంగా ఇంతే ఇతరతని చేయరు. నాటకం అయిపోయేసరికి ఓపికగల కొందరు ప్రేక్షకులు నాటకం చూసినందువల్ల పొందినలాభం కలగాపులగంగా మనస్సుమీద అమ్మపడిన కొన్ని అంకెలుమాత్రమే అయివుంటుంది.

ఇక రెండోతరహా నాటకాలు. వీటిల్లో దేవానంద్ లాటి ఓ అబ్బాయి ఓ ఊర్లో వుంటుంటాడు. ఏ వహీదా రహ్మానో లాంటి అమ్మాయినో ప్రేమిస్తుంటాడు. వీరిద్దరికలిసి ఒకళ్ళ కొకళ్ళు ప్లానంటే ఏమిటో ఒకసారి చెప్పకొంటారు. ఆపైన తెలుగుసినిమాలలోవలె కథ సాగిపోతుంది. ప్రేయసీప్రియులు ఒకసారి విడిపోతారు. వీరిద్దరూ అభ్యుదయ కాముకులు కాబట్టి, వీరిని విడదీసినఅయన అభివృద్ధినిరోధకుడని, కలవాలని వీర్లప్రయత్నిస్తుంటే వీర దియ్యాలని ఆయన ప్రయత్నిస్తున్నాడు కాబట్టి ఆఊర్లో అభివృద్ధికాముకులకు, అభివృద్ధినిరోధకులకు మహో రాహోరీ బ్రహ్మాండమైనయుద్ధం సాగుతోందని మనం అర్థంచేసుకోవాలి. ఈ నాటకం రాసినఆయన కా స్త చెయ్యితిరిగిన వాడైతే, రంగైననాటకం చూడగలుగుతాం. ప్రజానీకలకట్ల మనకున్న విశ్వాసం, పుత్నాహం మాత్రం ఈవన్నా క్రమైనా పెరగవు.

అదృష్టవశాత్తూ శ్రీ గోపాలరావు ఈ రెం డు గో తు ల నూ తప్పించుకోగలిగారు. ప్రజానీకలను గూర్చిన గంభీర మరీర్ఘ పఠివర ఈపక్యాపాల బాధను రేకుండా చేస్తూనే, ప్రజానీకలంటే ఏమిటో చెప్పేందుకు ప్రయత్నించారు. మూగనినిమాకథలవేపుకు పోకుండా లేగం గమనంగల కథనుకూడా చెప్పారు. అయితే కాస్త అక్కడక్కడ సంచుమాను కొని ప్రజానీకల అవసరం, లక్ష్యం, విధానం గూర్చిన ఓమాదు ముక్కలు ఇరికిస్తే ప్రేక్షకులకాట్టే విసుగులేకుండానే వారికి ప్రజానీకనుగూర్చి మరికొంత స్పష్టమైన అభిప్రాయాలు కలిగించే వీలుండేదేమో.

ఇకపోతే కథ. నాటకం అయిపోయేసరికి, పులివాగువరద రానేవస్తుంది. గోపన్న తెచ్చిన ట్రాక్టరు వందమంది చేసేపని ఆనొక్కటే చేసి ఏ దా ని క్కి కి పనుల్లేకుండాచేస్తుంది. వారంతా తిండని భూములందిమాత్రం ఏం లాభం అని వారి భూముల్ని వీరన్నకు తేరం పెడతారు, గోపన్న కొత్త వ్యవసాయ విధానాలు అవహేళనపాలవుతాయి. గోపన్న నాయకత్వంలో ఊర్లోవార్లకి విశ్వాసం పడుతుంది. అయినా రైతులకు అవసరం అదా యం,కొత్తవిధానంపాధ కల్పించేదుకు గోపన్న శుటిరపరిశ్రమలు పెట్టాల్యతాడు. భూములు అమ్మకానికి వారిప్రయత్నాన్ని అపుచేసాడు. ఈలోగా మాదన్న కుటుంబంలో ప ర స్థి తి మరీ విషమిస్తుంది. అప్పటి పంకలం చేయాలని కట్టుకిస్తాడు వీరన్న. ఆ నాడే నీకు నేను ఇది చెప్పలేదా అంటూ పై అంటూడు ధర్మయ్య. వీలులేదంటాడు గోపన్న. ఎం దు కు రా వాయినా అది మంచిది కాదురా అంటాడు మాదన్న.

వీరన్న ఒక్కడోడు. సుండిమీద శివాల్యర్ పెట్టి మరీఅడుగుతాడు తిరవాలూరి. అయినా ఒక్కడోడు మాదన్న. ఇంతలోకే భూములన్నీ పహిశాకసంఘానికియిచ్చా మాదన్న వ్రాసిన పత్రం చూపిస్తారు గోపన్న. వీరన్న ఆవేశం కట్టలు తెంచుకొంటుంది. చేతిలోని రివాల్యర్ అప్రయత్నంగా పేలుతుంది. దూసుకొంటూ పోయి గుండు మాదన్నగుండెల్లో దూక్కుంటుంది. దాంతో ప్రారంభమవుతుంది వీరన్న పశ్చాత్తాపం. అంద్రీసంకల్పాలను సాధించా లన్న సంకల్పం, ఆనకట్టకు కావలసిన వరాలు విరాళానికి వీ ర న్న అంగీకరించడం నాటకంలో అంతిమఘట్టం.

నాటకంలంతా చూసినతర్వాత ఒకటి మాత్రం అనిపిస్తుంది. మాదన్న మరణం కేవలం ప్రమాదం. దాంట్లో హీరో యిజమేదీ. అటువంటి మరణానికి వీరన్నలో పశ్చాత్తాపం తెచ్చేబలం వుందేమోకాని, మరి అతినమ్మ కాలనుమార్చే శ క్తికూడా వున్నదా? రచయిత శ్రీ గోపాలరావు ఈవిషయం ఆలోచిస్తారని ఆశిస్తాం. దాంతోపాటుగా రామన్నకి కథతో మరికొంత ప్రత్యక్ష సంబంధం కలిగిస్తే బాగుంటుందేమో. యిక్కడు కథాగమనానికి రామన్న అవసరం ఏ మీ లే దు. హాస్యసృష్టికూడా ఆపాత్రవల్ల ఏమంతగా జరగలేదు. తరువాతసంగతి సంభాషణలది. కథని నడిపించిన తీ రే పు ఇవి రా గా లే వున్నాయి. కాని నమ్మకాలను చెప్పేటప్పుడు పాత్రల సంభాషణల్లో సామరస్యం కొంత తక్కువయిందా అనిపిస్తుంది. ఈమాటకు ఆదేపమాధారం అన్నభావం కొన్ని చోట్ల కలగదు.

బంగారుభూమి రచయిత శ్రీ గోపాలరావు పఠిభహాన్యోర్యాగి; నాటకంలో వివిధ పాత్రధారులుకూడా పఠిభహాన్యోర్యాగులే. బంగారుభూమి రచన, పఠిదర్శన వీరి పుత్నాహం, కళాభిమానం, తిరికసమయాల (ప్రభుత్వోద్యోగులకు తీ రి క అం టూ వుంటే) ప్రయోజనకర వినియోగం, వీటిఫలితం వీట న్నిటిదృష్ట్యా వారి పఠియత్నాన్ని పరిహాస్ అనకపోవడం కష్టం. అయితే వారిప్రయత్నాన్ని హర్షించేందుకు ఇవొక్కటే కారణం కానవసరంలేదు. వివిధ పాత్రధారుల కృషి పాఫీగా, పంక్పక్షికరంగా సాగిపోయింది. అన్నకమ్మల పాత్రధాయలు (మొదటి యిద్దరు అన్నలు) కొంత్రకు తగ్గించుకొన్నట్లయితే, సంభాషణల భావనలో ఉత్సాహాయి పారకాన్ని, ఉపక్యాపపరోరణి కొంత తగ్గించుకొంటే నాటకం మరింత ర క్తికట్టివుండేది. భావాలు మరింత స్పష్టంచేసే అ వ కా శ ం లభించివుండేది. దర్శకత్వపు కర్తకేకుణూడ మరింత ఉన్నట్లయితే నాటకం ర క్తి యింకా ఎక్కువ అవకాశాలు కలిగివుండేది.

అయినా ఫరవాలేదు. ప్రయత్నంవుంటే పఠిగతి అర్ట్సువారి ప్రగతికి అడ్డువుండదు.

---

### కనిగిరి డి॥ ము॥ కోర్టులో

అసలు నెం. 96/1960 కు.

కోటి వెంకటేశ్వర్లు —వాది.

(1) చందాడి చినసుబ్బయ్య (2) అ. వెంకటేశ్వర్లు (3) మందలపు పిచ్చయ్య (4) బొల్లేపల్లి గారెయ్య (5) యేలూరి మా మ మ య్య (6) బొమ్మిడి వెంకటేశ్వర్లు —ప్రతివాదులు.

పై నెంబరు దావాను ప్రతివాదులమీద బహ్యాపురం గ్రామస్థులందరికిరువు రెడ్లకు పెటిషు కహానీలో దా ఖ లు చేయ టకు ఆర్డరు యిప్పించవలసినదని వాది పిటిషను దాఖలు చేసినందున ఆక్షేపణల వారందరికి గోచేయుటకు తం 30—7—60 తేదీ వాయిదా వేయబడివున్నది. గనుక ఆక్షేపణలున్నవారు ఆ రోజు తెలుపుకోవలయును.

—గొంట్లా సత్యనారాయణగుప్త, వాది అడ్వకేటు.

---

### In the Court of the Subordinate Judge of Chittoor.

O. S. 1 of 1949. E. P. 166 of 1959

Poojali Krishnavenamma —Petitioner.

Poojali Krishna Murthy - Poojali Mangamma (Judgment Debtors 3 and 4) —Respondents.

To

Poojali Krishnamurthy, S/o of Muneppa, Poojali Mangamma, widow of Manickkam, Both residing at Nethemkandiga, near Nagari-Puttur Taluk.

Please take notice that the above E. P. filed by the decree holder, for realising the amount due to her. by sale of your immovable properties is posted to 4-8-60 for your notice. If you fail to appear on that date in the above Court at 11 A. M. you will be set exparte and further orders will be passed.

—P. S. RAMACHANDRAN,
Advocate for Petitioner.

---

### గూడూరు డి॥ ము॥ కోర్టులో

S. O. 316 of 56. E. P. 28 of 59.

గూడూరు వెంకటరమణయ్య —D. H.

(1) కారిపాక వెంకటస్వామి (2) వగైరాలు —J. Ds.

పై నెంబరు డిక్రీ మొత్తం, ఖర్చులు వగైరాలు రాబట్టు కొనుటకుగాను ఈ క్రింది షెడ్యూలు దాఖలా ప్రతివాదుల తా॥ స్థిరాస్తిని 2—8—60 తేదిన తగలు 11 గం॥ నుండి సా॥ 5 గం॥ లోగా యేలము వేయబడును.

— షెడ్యూలు —

నెల్లూరు రిజిస్ట్రేషను డిస్ట్రిక్టు గూడూరు సబ్ రిజిస్ట్రారులో చేరిన గూడూరు తా॥ చిల్లకూరు గ్రామములో ప్రతివాదులకు హక్కు అనుభవంగల కోరుమా గాణి భూములవివరం: నె 432 కు శిస్తు దాఖలా కోరుమా గాణి పట్ట నె 27/C కు యె 1-44 ట్లు శిస్తు రూ. 9-6-0 నెం 1.కి 100.కి వడ్డి రూ. 1/- వం తు న రూ. 500/- లకు వాది పేరటికి 1, 3 ప్రతివాదులు 18-8-50 తేదిన వ్రాయించియిచ్చియుండు మాపుఆదమాన పత్రమునకు లోబడి పర్యాయపాట రూ. 500/- లు.

—డి. వి. రమణయ్య - వాదివకీలు.

### ధర్మవరం డి॥ ము॥ కోర్టులో


S. C. No. 103 of 1960.

శ్రీ రాతల వెంకటనారాయణప్పశెట్టి - S/o వుల్లప్ప, కట్నం—కదిరి తా॥ —వాది.

కరణం నారాయణరావు - S/o రామ ప్ప, కట్నం - కదిరి తా॥ —ప్రతివాది.

పై నెంబరుపందు వాది రూ. 101/- లు ప్రతివాదినుండి రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసినాడు. ప్రతివాదికి ఆక్షేపణయున్న యెడల 25—7—60 తేదిన తెలుపుకొనేది.

—హెచ్. కాశీపతి - వకీలు.







పసిరికలు -
- కామెర్లు
భయపడపనిలేదు
*
డాక్టరు సి. రామయ్యంగారు,
రంగనాయకులపేట - నెల్లూరు.


## గుత్తి డి॥ ము॥ కోర్టులో

O. S. 310 of 58. E. P. 133 of 60.

కె. మల్లిరెడ్డి - సా॥ ముద్దలాపురం - అనంతపూరు తాలూకా —వాది.

గట్టు రామక్కవగైరాలు - సా॥ పుర్యాకొండ —ప్రతివాదులు.

పై నెంబరులో వాది ప్రతివాద్లపైన డిక్రీ పొంది డిక్రీబాకీకిగాను 2.వ ప్రతివాదిఅయిన గట్టు పోలికేపప్ప యిల్లును వేలంవేయించబోవుచున్నారు. వేలము వాయిదా 7–9–60 తేదిన వున్నది. కావలసినవారు పై తేది పగలు 11 గంటలకు పై కోర్టుకు హాజరై కోర్టుషరతులకు లోబడి యీలము పాడవచ్చును.

— షెడ్యూలు —

అనంతపురం డి॥ గుత్తి తా॥ పుర్యాకొండ సబ్ డి॥ పుర్యాకొండ గ్రామంలో 2.వ ప్రతివాది స్వాధీనంలో వుండే డోర్ నె. 3/116 గల యింటికి చెక్కుబందిః. [తూ] గోరంట్ల లింగక్కయిల్లు [ప] రామక్కయిల్లు [ద] రస్తా [ఉ] జి. నారాయణప్పయిల్లు. యీ చతుర దిక్కులకు లోనైన [తూ-ప] 9 గజములు [ఉ-ద] 20 గజములుగల యిల్లు.

—S. T. చిన్నపరెడ్డి-వాదిఅడ్వకేటు.

## నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

O. S. 155 of 58. E. P. 170 of 59.

కావలి లక్ష్మీనారాయణ —వాది.

(1) Md. అతీక్ వున్నీసాబీబీ వగైరాలు —ప్రతివాదులు.

యీ నెంబరున యిందుక్రింద వివరించిన ప్రతివాదుల తా॥ షెడ్యూలు దాఖలా ఆస్తిని పై కోర్టు వద్ద బహిరంగముగా 19–9–60 తేదిన యీలము వేయబడును.

— షెడ్యూలు —

నెల్లూరు రి. డి. ఇలాకా డిటో స. రి. లో చేరిన నెల్లూరు టవున్ గర్భిణీధిలో నెల్లూరు మున్సిపల్ వార్డు నె 19 రు, డోర్ నె 360 రు గల మిద్దెయిల్లు వగైరాలకు హద్దులు:. [తూ] అహమ్మదున్నీసా బేగం తా॥ యిల్లు [ద] దుగ్గిశెట్టి అవరంజమ్మ తా॥ స్థలం [ప] అహమ్మదున్నీసాబీబీ యిల్లు [ఉ] రోడ్డు. యీ చతుర్సీమ హద్దులలోని పైమిద్దె పకేటు షుమారు 20 అంకణములు కట్టుబడిగల మిద్దెయిల్లు వగైరాలున్నూ - యీ యిండ్లు వగైరాలకు అమర్చిన తలుపులు, ద్వారబంధనములు, కిటికీలు, అరమరలు, పైకప్పు, అడుగుస్థలం చెట్లు ఉన్నూ, యిందుకు సంబంధించిన ఖాళీస్థలం షుమారు 5 అంకణాలున్నూ. యీఆస్తి నెల్లూరు మున్సిపాల్టీవారి కల్పించబడిన మునిసిపల్ పన్ను రూ. 38–47 పైబడి లోబడి వర్తించువాట రూ. 40,000/- లు.

—ఎ. రామనాథం - వాదిఅడ్వకేటు.

## ప్రణాళికా ప్రచారం

(5వ పేజీ కొరవ)

### కొండపి ఫ్లాకులో

కొండపి, పేరిసారిపాలెం, పెద్దన్నారు, ముప్పలపాడు, గ్రామాలలో ప్రణాళికా వారోత్సవాలు జరిగాయి. సమితి అధ్యక్షులు శ్రీ పట్టాభిరామస్వామిచౌదరి పతాకావిష్కరణం గావించారు. బి. డి. ఓ. శ్రీ నరసింహారావుగారు ప్రథమ ద్వితీయ ప్రణాళికల అభివృద్ధిని వివరించి, మూడవ ప్రణాళికలో ప్రజలు ఎక్కువ త్యాగాలు చేయుటకు సిద్ధంగావాలని వుద్బోధించారు. సమితి వుపాధ్యక్షులు శ్రీ సువ్వుల కోటయ్య, సాంఘిక విద్యాప్రచారకుడు శ్రీ వి. పి. కోటిరెడ్డి, పంచాయతీ విస్తరణాధికారి శ్రీ యం. వెంకటసుబ్బయ్య, జిల్లా సేవింగ్స్ ఆర్గనైజరు శ్రీ వి. సుదర్శనరెడ్డి, సమితి సూపరువైజరు శ్రీ పి. రామారావుగారలుకూడ వుపన్యసించారు.

### వెంకటాచలం సమితి

సమితి అధ్యక్షులు శ్రీ రామిరెడ్డి దశరథరామరెడ్డిగారి అధ్యక్షతన 10 తేది ప్రణాళికా ప్రచార వారోత్సవానికి ప్రారంభోత్సవం జరిగింది. ప్రజలు, అధికార్లుకలసి ప్రణాళికలద్వారా దేశాభివృద్ధిని సాధించాలని అధ్యక్షులు విజ్ఞప్తిచేశారు. బి. డి. ఓ. శ్రీ బి. రామచంద్రయ్యగారు ప్రణాళికల వుద్దేశ్యాన్ని వివరించారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ యస్. వెంకటరాజు, పరిశ్రమల విస్తరణాధికారి శ్రీ కె. వి. సుబ్బయ్యగారలు ప్రణాళికాప్రచార పద్ధతులనుగూర్చి వుపన్యసించారు.

### పొదలకూరు సమితిలో

పొదలకూరు సమితిలోని మరుపూరు, పాలిచర్లపాడు గ్రామాలలో ప్రణాళికా వారోత్సవాలు జరిగాయి.

మరుపూరుసభకు శ్రీ వల్లూరు వెంకురెడ్డిగారు అధ్యక్షతవహించారు. మునసబు శ్రీ రాఘవరెడ్డి, పి. యం. ఆచారి, యం. వి. రమణయ్య, ఏ. కె. నారాయణస్వామి, సుందరరామరెడ్డిగారలు వుపన్యసించారు. ఏ. మస్తాన్ రెడ్డిగారు వందనసమర్పణంచేశారు.

పాలిచర్లపాడుసభకు వల్లూరు రాధాకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. బి. డి. ఓ. శ్రీ నారాయణస్వామి, యస్. ఇ. ఓ. శ్రీరామ పిచ్చిరెడ్డిగారలు ప్రణాళికలనుగూర్చి వుపన్యసించారు. శ్రీ గడ్డం కృష్ణయ్య బి. ఏ. ధన్యవాదములు చెప్పారు.

—మస్తాన్ రెడ్డి.

## ★★ పల్లెలు ★★

(5.వ పేజీ కొరవ)

అధ్యక్షులకు, పంచాయతీ సమితిపాలన, సమాజ వికాస కార్యక్రమాలు, ప్రజాస్వామ్య వికేంద్రీకరణ మున్నగు విషయములందు, 5 నుండి 12 తేదీ వరకు జరిగిన శిబిరంలో శిక్షణ గరుపబడింది.

శిబిరానికి జిల్లా పరిషత్తు కార్యదర్శి శ్రీ పి. మల్లికార్జునం ప్రారంభోత్సవం జరిపారు. సమితి అధ్యక్షుడు శ్రీ గంగవరపు తిరుపతినాయుడు అహూతులకు, శిబిరావాసులకు స్వాగతంచెప్పి విందుచేశారు. జిల్లా పంచాయతీ ఆఫీసరు శ్రీ వి. సుబ్బారెడ్డి, శ్రీ యం. రామస్వామిరెడ్డి, అనధికార పద్యులు మున్నగు వివిధ విషయాలపై వుపన్యసించారు. అభ్యుదయ బి. డి. ఓ. శ్రీ కె. శ్రీనివాసరావుగారు వందన సమర్పణ చేశారు. శిబిరావాసులు 11 తేది కరటంపాడుకు "ఎక్స్కర్షన్" పోయారు. శ్రీ జి. కన్నయ్యనాయుడు

గారు ఘనమైన ఆతిథ్యమిచ్చారు. శిబిర విజయానికి అత్యంతంగా తోడ్పడిన శ్రీయుతులు తిరుపతినాయుడు, శ్రీనివాసరావు గారలకు మా ధన్యవాదములు.

—కేతిరెడ్డి నారాయణరెడ్డి.

### కొండపి సమితిలో కలెక్టరు పర్యటన

జిల్లాకలెక్టరు శ్రీ కె. వి. నటరాజన్ గారు 2 తేది కొండపిసమితిలో పర్యటించి, అచట జరుగుచున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు తిలకించారు. సమితి అధ్యక్షుడు శ్రీ పట్టాభిరామస్వామిచౌదరి, ఆర్. డి. ఓ. శ్రీ జి. సుబ్బరామయ్య, తాసిల్దారు, బ్లాకు సిబ్బంది కూడా కలెక్టరుగారివెంట వుండినారు. పేరిసారిపాలెం కమ్యూనిటీ సెంటరును, స్కూలు భవనమును; కామేపల్లిలో నిర్మాణంలోవున్న ప్రాథమిక ఆరోగ్యకేంద్ర తాత్కాలిక భవనాన్ని, చదలువాడు—జనార్ధనపురం వరద నివారణ పనులను; కంగుబూరువారిపాలెం స్కూలు భవనమును కలెక్టరుగారు చూచిరి. అధ్వాన్నంగావున్న టంగుటూరు—కొండపి రోడ్డును బాగుచేయించవలసిందిగా సమితి అధ్యక్షుడు కలెక్టరుగారిని కోరిరి.

—బి. వి.

## దేవాంతకుడు

(8.వ పేజీ కొరవ)

పెక్కురింతకేరూ(?) మనకాకమిచ్చే వస్తువయినా రచయితకటాన్ని, దేవాంతకుడిధాటీని తప్పించుకొని వెళ్లలేకపోయింది. ముఖ్యంగా ఆంగ్లభాషమీద, నవనాగరికతమీదయిచ్చిన వేడివేడిచురుకులు మరువలేనివి.

"నువ్వెవడవ్?" అన్న యముడికి విజిటింగ్ కార్డుచేతికందిచ్చిన నరాంతకుడుగానూ, Give respect and take respect అని యింద్రుడికే పాఠం చెప్పిన కాలాంతకుడుగానూ, పత్నీ అనబోయిన నారదుడిచేత సార్ అనిపించిన దేవాంతకుడుగానూ రామారావు సహజంగా, హుషారుగా, సునాయాసంగా, హాస్యస్ఫోరకంగా నటించి అలరించాడు. అతని జంట మీనాక్షిగా కృష్ణకుమారి అంతే హుషారులో అందంగా రాణించింది. తక్కినవారిలో యముడుగా రంగారావు నటన అపూర్వమని చెప్పవచ్చు. ఆయనకేనికి యముడిపాత్రకూడా తగదనిపిస్తుంది. తక్కినవారు యథోచితంగా నటించారు. రామారావు త్రిపాత్రాభినయం ఉల్లాసమూ గొల్పగలదు.

ఉషాపరిణయం, వృషభసందేశం, యమలోక సన్నివేశం, గోదావరీప్రకరణం వంటి Episodes కథకు మంచి మెరుగులుదిద్దాయి. కన్నులకింపుగా, ఆధునాతనంగా, ఔచిత్యపూర్వకంగా అలరించిన సెట్టింగులు ఆకర్షించాయి. మెటుకు యముడులోకంలోని నిర్జనాతావరణమూ, ఇంద్రలోకంలోని ఆహ్లాదకర ప్రకృతి సెట్టింగుల మూలాన్నే చక్కగా కుదిరాయి. ఆధునిక పాటలూ, అక్కడక్కడా సంగీతం రక్తికట్టగలిగాయి. "ఎంత మధురానీమ ప్రియతమా..." అన్నపాట, ఆ సన్నివేశమూ చాల తీర్చిదిద్దినట్లున్నది. సంగీతం, సెట్టింగులకన్న పైస్థాయిలో కెమెరా తిరిగింది. ఔచిత్య నిర్వహణలో, నటన విషయంలో దర్శకుని ప్రతిభ బాగా ప్రస్ఫుటితమౌతుంది.

ఇటీవల వచ్చిన హాస్యచిత్రాలన్నిటికన్న భాగ్యవతీఫిలింస్ వారి "దేవాంతకుడు" చిత్రం హాస్యప్రధానంగా నడచి మిన్నగా రాణించింది. అద్యంతం ఉల్లాసం కలిగించగల యిలాంటి చిత్రాల అవశ్యకత ఎంతైనా వున్నది. భాగ్యవతీవారి తొలిచిత్రం దిగ్విజయం చేయకోగలదని ఆశిస్తాం.

## పంచాంగం

### శ్రావణ మాసము

జూలై 24 తేది మొదలు ఆగష్టు 22 తేది వరకు శ్రావణమాసము.

### వృష్టి అర్ఘ అరిష్ట

ఈమాసం మధ్యోగ పుణ్యాగ సమానము వలన ఖండవృష్టి, ధరలు నిశ్చలం, దేశచ్ఛిద్రం యిత్యాదులు.

### మౌఢ్యనివృత్తి శుక్రోదయం

జూలై 27 తేది శ్రావణశుద్ధ చవితి బుధవారం మధ్యాహ్నం గం 11–45 ని॥లకు పడమరదిశ శుక్రోదయం. వచనం, వృష్టిశ్యాద్యాగ్నోదయే, అను శాస్త్రీయము వృష్టి హేతువు.

### పుష్యమి కార్తె


జూలై 19 తేది మొదలు ఆగష్టు 2 తేది వరకు పుష్యమికార్తె.

### జూలై తిథులు

| | | | |
|---|---|---|---|
| 23 శని | ● | అమావాస్య | రా 10–39 గం.వ. |
| 24 ఆది | | శ్రావణ శుద్ధ పాడ్యమి | రా 12–17 గం.వ. |
| 25 సోమ | | విదియ | రా 1 –40 గం.వ. |
| 26 మంగళ | | తదియ | రా 2 –45 గం.వ. |
| 27 బుధ | | చవితి | రా 3 –22 గం.వ. |
| 28 గురు | | పంచమి | రా 3 –22 గం.వ. |
| 29 శుక్ర | | షష్టి | రా 3 –13 గం.వ. |

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.


పండిత డి. గోపాలాచార్యులవారి
అరుణ
స్త్రీల టానిక్
ఆయుర్వేదాశ్రమం (ప్రయివేటు) లిమిటెడ్ మద్రాసు

# ద్వితీయప్రణాళిక సంఢి

(4 వ పేజీ తరువాత)

పూర్తి అయింది. దానిలో యిప్పుడు ఎక్కువ సేపు 3,000 క్యూసెక్కులు ప్రవహిస్తున్నది. అయితే, యీ మధ్యతరహా పథకాలు ద్వితీయ ప్రణాళికా కాలంలో పూర్తి కావు. వీటిని తృతీయ ప్రణాళికా కాలంలో పూర్తి చేయాలి. ఇందుకు రూ. 5 కోట్ల 38 లక్షలు కావాలి.

విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులకు 1960–61 లో రూ. 3 కోట్ల 59 లక్షల 84 వేలు ఖర్చు కాగలవు. ఇందులో యెక్కువ ముఖ్యమైన వాటిలో ఎగువ సీలేరు పథకం ఒకటి. దీనిక్రింద మొదటి అంచెలో ఒక్కొక్కటి 60 వేల కిలో వాట్ల శక్తిగల రెండు యూనిట్ల స్థాపనద్వారా సీలేరు నది యెగువన విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయబడుతుంది. ఈ పథకం విపులపరిశోధన పూర్తి అయింది. శిబిరాలు, రాకపోకల సౌకర్యాలు మున్నగువాటికి సంబంధించిన ప్రాథమిక పనులు జరుగుతున్నవి. ఇటీవల ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా ప్రభుత్వాల మధ్య జరిగిన ఒప్పందం ఫలితంగా ప్రధాన పనులను పూర్తిగా చేపట్టాలని సంకల్పించబడింది. శ్రీశైలం జల విద్యుచ్ఛక్తి పథకాన్ని తృతీయ ప్రణాళికలో చేర్చాలని సంకల్పించబడింది. ఐతే, రోడ్లు, శిబిరాలు మున్నగువాటికై దీనికి 15 లక్షలను కేటాయించడానికి అంగీకరించబడింది.

## పరిశ్రమలు

ఇతర పెద్దరాష్ట్రాలను అందుకునేందుకు ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలు, ముఖ్యంగా భారీ పరిశ్రమలరంగంలో, తగినంత అభివృద్ధిని సాధించవలసివుంది. అట్టి పారిశ్రామికీకరణ విషయంలో రాష్ట్ర విధానం ప్రభుత్వవిభాగం విస్తరణకు, సహకారరూపంలో యూనిట్ల నిర్మాణానికి ప్రాధాన్యత యిచ్చినది. రాష్ట్రంలో భారీ, మధ్యరకం పరిశ్రమల అభివృద్ధిపథకాలక్రింద, రాజమండ్రిలోని ఆంధ్ర కాగితంమిల్లులశక్తిని రోజుకు 10 టన్నులనుంచి 50 టన్నులకు పెంచాలని సంకల్పించబడింది. గూడూరులోని ప్రభుత్వ పింగాణిఫ్యాక్టరీ విస్తరణ పూర్తి అయినది. ఆ యూనిట్టు పని ప్రారంభించడానికి సిద్ధంగా వుంది. చోడవరం, ఆముదాలవలస, పాలకొల్లు, చిత్తూరులలో 4 సహకార పంచదార ఫ్యాక్టరీల స్థాపనలో ప్రభుత్వ వాటాగా రూ. 48లక్షలు ఇవ్వబడినవి. కేంద్రప్రభుత్వం చేసిన యేర్పాట్లప్రకారం చోడవరం, ఆముదాలవలసలలోని రెండుఫ్యాక్టరీలకు 1959–60 లో ప్లాంటు, యంత్రాలూ సరఫరాచేయబడతాయి. 'చిన్నపరిశ్రమలు, గ్రామీణపరిశ్రమలు'క్రింద సనత్‌నగరం, విశాఖపట్నం, విజయవాడ, సామర్లకోట, వరంగల్లు, నంద్యాలలో పారిశ్రామికకేంద్రాలు నెలకొల్పబడినవి. శిక్షణ, ఉత్పత్తికేంద్రాలుకూడా నెలకొల్పబడినవి. ఇక్కడ కమ్మరం, వడ్రంగం, ఫౌండ్రి, [illegible] గాజుపరికరాలు, పాదరక్షలు, రాతిసామగ్రి, కొయ్యసామగ్రుల తయారీ మున్నగువాటిలో శిక్షణ యివ్వబడుతుంది. ప్రణాళిక నాలుగవ సంవత్సరాంతానికి 1390 మంది అభ్యర్థులకు శిక్షణయివ్వబడవచ్చు.

## రోడ్లు

రోడ్డు రవాణా అంచెలవారీగా జాతీయం చేయబడుతున్నది. ఒకకోటి రూపాయలతో దాదాపు 200 బస్సులు కొనబడినవి. ఇవి కృష్ణాజిల్లాలో రోడ్డురవాణా జాతీయకరణకు వినియోగించబడినవి. ప్రభుత్వం 1050 మైళ్ళ జిల్లాబోర్డురోడ్లను తీసుకోవాలని ప్రణాళికలో లక్ష్యమేర్పరచగా ఇప్పటికి 978 మైళ్లు తీసుకోబడినవి. ఈ రోడ్లు అభివృద్ధి పరచబడుతున్నవి కూడా. వీటిలో వ్యవసాయోత్పత్తికి దోహదం చేసేవాటికి ముందు ప్రాధాన్యత ఇవ్వబడుతున్నది.

## విద్య

'విద్యా కార్యక్రమం' క్రింద ద్వితీయ ప్రణాళిక నాలుగవ సంవత్సరాంతానికి 2864 ప్రాథమిక పాఠశాలలు, 369 మాధ్యమిక పాఠశాలలు, 258 ఉన్నత పాఠశాలలు, 397 జూనియర్ బేసిక్ స్కూళ్లు తెరువబడినవి. సాంకేతిక విద్యాకార్యక్రమంక్రింద ఒక ఇంజనీరింగ్ కళాశాల, 9 పాలిటెక్నిక్‌లు తెరువబడినవి. ప్రణాళిక నాలుగవ సంవత్సరాంతానికి 830 మంది ఇంజనీరింగ్ పట్టభద్రులు, 3650 మంది డిప్లొమాదారులు తయారు కాగలరు.

## ఆస్పత్రులు

వివిధ ఆస్పత్రుల పడకలసంఖ్య 1551 కి హెచ్చించబడింది. 132 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, దంతవైద్య, సుఖవ్యాధి నివారణ, కన్ను, చెవి, ముక్కు, గొంతు, క్షయ, కుష్టు, కుటుంబ నియంత్రణలవంటి క్లినిక్కులు 116 నెలకొల్పబడినవి. వైద్య కళాశాలల్లో ఏటా చేర్చుకోబడే విద్యార్థుల సంఖ్య 290 నుంచి 530 కి హెచ్చించబడింది. ప్రైవేటు మేనేజిమెంట్లక్రింద మరి రెండు వైద్య కళాశాలల – ఒక్కొక్కదానిలో నూరుమందిని చేర్చుకొనే అవకాశంతో – ప్రారంభానికి సౌకర్యం కల్పించబడింది. బి. ఎస్‌సి. డిగ్రీ కోర్సుకి దారితీసే నర్సుల కళాశాల ఒకటి తెరువబడింది. ఇందులో 20 మంది చేర్చుకోబడతారు. గృహవసతి కార్యక్రమంక్రింద, సబ్సిడైజ్డ్ పారిశ్రామిక సహకార గృహవసతి పథకం, త. రా. వ. గృ. పథకం వగైరాలక్రింద 6,570 గృహాల నిర్మాణం పూర్తి కాగలదు.

## సహకారం

ఈ సంవత్సరంలో మరి పది సహకార వ్యవసాయ సంఘాలు ఏర్పాటుచేయబడతాయి. ఇతర సహకార పథకాలక్రింద వెయ్యి కొత్త గ్రామ సంఘాలు, పది కొత్త ప్రాథమిక భూమి తనఖా బ్యాంకులు ఏర్పాటు చేయబడతాయి. 100 శాతం గ్రామాలు, 45 శాతం గ్రామీణకుటుంబాలు సహకార వ్యవసాయ పరపతి సంఘాల పరిధిలోనికి తీసుకోనిరాబడగలవు. 1959–60 అంతానికి గ్రామాలలో 5120 కమ్యూనిటీ రేడియోసెట్లు నెలకొల్పబడవచ్చు. ద్వితీయ ప్రణాళికను గురించి ప్రజా బాహుళ్యానికి తెలియజేసేందుకై ప్రచార కార్యక్రమాలు ఏర్పాటుచేయబడినవి. ఇందునిమిత్తం సంచారవ్యానులు, ప్రణాళికా కార్యకలాపాలకు సంబంధించిన డాక్యుమెంటరీలు ఉపయోగించబడినవి. ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరుపబడినవి. పుస్తకాలు ప్రచురించబడినవి. సమాచారకేంద్రాలు నెలకొల్పబడినవి.

ఈ ఫలితాలను చూసి ప్రణాళిక ప్రధాన లక్ష్యం కేవలం భౌతిక సంపద సాధన అని పొరబడరాదు. భారతదేశంలో ప్రణాళికలు ఏదో ఒక విధంగా భౌతిక సంపదాభివృద్ధిని లక్షించవు. వాటి దృష్టిలో సాంఘిక ఆశయాలు, ఆ వినియోగించే సాధనాలుకూడా ముఖ్యమైనవే. ప్రజాబాహుళ్యం పూర్తిగా, విశేషంగా జీవించటానికి తగిన వాతావరణం సృష్టి వాటి ఆశయం. యీ విషయంలో సాధ్యమైన అన్ని స్థాయిలలోను వాస్తవమైన ప్రజాస్వామ్య పద్ధతులు అవలంబించబడి తద్వారా మానవ గౌరవానికి అనుగుణంగా, స్వేచ్ఛాయుతమైన పరిస్థితులలో ప్రజలు పరిపూర్ణ జీవితాన్ని సాధించేందుకు అవకాశం కల్పించబడుతుంది.

---

## వేలము


నెల్లూరుజిల్లా అ॥ రిసీవరు కోర్టులో

నెల్లూరు సబ్‌కోర్టు I. P. 21 of 1955.

నూనె వరదరాజులుశెట్టి —ఇన్‌సాల్వెంటు.

పై నెంబరులోని ఇన్‌సాల్వెంటు తాలూకు నెల్లూరులోని యిండ్లు – రైసుమిల్లు వగైరా స్థిరాస్తులను నెల్లూరుజిల్లా అఫిషియల్ రిసీవరు వారి ఆఫీసులో 2-8-60 తేది మధ్యాహ్నం 2 గంటలకు వేలము జరుపబడును.

—సి. యల్. శాస్త్రి,
అఫిషియల్ రిసీవరు, నెల్లూరు.

# పెట్రోలు

# కిరసనాయిలు



## ఇప్పుడు లీటర్లలో అమ్ముతున్నారు

పెట్రోలియం పరిశ్రమ మెట్రిక్ పద్ధతిని అవలంబించ మొదలుపెట్టింది. పెట్రోలు, కిరసనాయిలు ఇప్పుడు లీటర్లలోనే అమ్ముతున్నారు.

ఈ మార్పువలన ధరలలో మార్పు ఏమీ ఉండదు.

| గాలను | లీటరు | గాలను | లీటరు | లీటరు | గాలను | లీటరు | గాలను |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 4.55 | 20 | 90.9 | 1 | 0.22 | 20 | 4.4 |
| 2 | 9.1 | 30 | 136.4 | 2 | 0.44 | 30 | 6.6 |
| 3 | 13.6 | 40 | 181.8 | 3 | 0.66 | 40 | 8.8 |
| 4 | 18.2 | 50 | 227.3 | 4 | 0.88 | 50 | 11.0 |
| 5 | 22.7 | 60 | 272.8 | 5 | 1.10 | 60 | 13.2 |
| 6 | 27.3 | 70 | 318.2 | 6 | 1.32 | 70 | 15.4 |
| 7 | 31.8 | 80 | 363.7 | 7 | 1.54 | 80 | 17.6 |
| 8 | 36.4 | 90 | 409.1 | 8 | 1.76 | 90 | 19.8 |
| 9 | 40.9 | 100 | 454.6 | 9 | 1.98 | 100 | 22.0 |
| 10 | 45.5 | | | 10 | 2.20 | | |

1 గాలను 4½ లీటర్లు (సుమారుగా)

## మెట్రిక్ పద్ధతి

అంతటా ఒకే పద్ధతి – ఎంతో సులభమైనది

# ★★★★ ఆంధ్ర శాసన సభ ★★★★

(ప్రత్యేక ప్రతినిధి రచన)

ఉపాధ్యక్షుడు ఎంతచెప్పినా వినక శ్రీ కొల్లా వెంకయ్యదేవి మాట్లాడుతుండగా అతనిని వైటకు పంపవలసివస్తుందని హెచ్చరించడంతో పది గంటలకు కలకలం ఐదులు దేరింది. శ్రీ దేవులపల్లి వెంకటకృష్ణారెడ్డి గారణం బిల్లు ఉపోద్ఘాతానికి ప్రతిపాదించిన సవరణను మందలఉపాధ్యక్షుడు నిరాకరించాడు. ఈబిల్లు, భూస్వాములరక్షణకు తీసుకురాబడిందికాబట్టి దీనిని శాసన వ్యతిరేకిస్తున్నామని చెప్తూ, శాసనసభలో వ్యవహరించినట్లే, శాసనమండలినుండి కమ్యూనిస్టుసభ్యులు వాకౌట్ చేశారు. రైతాంగాన్ని ధ్వంసంచేసి, వారిని బానిసలుగామార్చే యీ బిల్లును స్వతంత్రపార్టీ సభ్యులుమాత్ర వ్యతిరేకించారు; వారు సభనుండి వైటకు వెళ్ళలేదు కాని, బిల్లుకు వ్యతిరేకంగా ఓటుచేశారు. అసెంబ్లీ ఆమోదించినమేరకే శాసనమండలి కూడ కమతాలబిల్లును ఆమోదించింది.

## సప్లిమెంటరీ పద్దుల ఆమోదం

కమతాలబిల్లుపై ఉభయసభల చర్చల, ఆమోదానంతరం రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రతిపాదించిన రు.29 లక్షల 41 వేలు సప్లిమెంటరీ గ్రాంట్లను ఉభయ సభలు-శాసనసభ, శాసనమండలి ఆమోదించాయి.

ఈ సందర్భంలో శాసనసభలో మాట్లాడుతూ, పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రప్రభుత్వ సహాయం లభించేట్లులేదని ఆర్థికమంత్రి వెల్లడిచేయగా సభ్యులు ఆశ్చర్యచకితులయ్యారు. రాష్ట్రప్రభుత్వం రు. 15 కోట్ల ఖర్చుతో పోచంపాడు ప్రాజెక్టును ఏ అవరోధాలు లేకుండా నిర్మిస్తుందని ఆర్థికమంత్రి చెప్పారు కాని వారి వాగ్దానం ఎవరికీ విశ్వాసం కలిగించలేదు. తృతీయ ప్రణాళిక కాలంలో, నాగార్జునసాగర్, తుంగభద్ర ఎగువకాల్వ, వంశధార, పోచంపాడు ప్రాజెక్టులతప్ప మరే క్రొత్తసిటి వనర్ల పథకం ఆమోదించే అవకాశంలేదని ఆర్థికమంత్రి స్పష్టం చేసేసరికి, శాసనసభ్యులు వెలవెల పోయారు. తృతీయ ప్రణాళికలో ఆంధ్రకు సిటివనర్ల ప్రాజెక్టులేవీ వుండవు. అంతకంటే భారీకేటాయింపులు వుండవని తేలిపోవడంతో, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గానికి, వారెంతగా ధీమ్మశపథాలు తలకెక్కినా, కేంద్రంలో బొత్తుగా పలుకుబడి లేదనడానికి సప్లిమెంటరీ గ్రాంటుల ఆమోదాన్ని కోరుతూ ఆర్థికమంత్రి చేసిన ప్రకటనే నిదర్శనంగా చెప్పవచ్చు.

## కార్పొరేషన్ల విలీనం

హైదరాబాదు, సికింద్రాబాదు కార్పొరేషన్లను ఏకంచేసి, విస్తృత హైదరాబాదు కార్పొరేషన్లను రూపొందించుటకు వుద్దేశించబడిన బిల్లును వుభయసభలు ఆమోదించినవి. తెలంగాణా ప్రాంతీయవంపు ఆమోదం లేకుండా యీ బిల్లు గవర్నరుకు పంపబడినందున, అమలుకున్నట్లే గవర్నరు తిరుగా దానిని తిప్పిపంపడం, శాసనసభ దానిని ప్రాంతీయ పంపూనికి పంపడం, ప్రాంతీయ పంపం ఎట్టి మార్పులు లేకుండా పన్మతించడం, తిరుగా శాసనసభ దానిని ఆమోదించడం గంటలలో జరిగిపోయింది. శాసనమండలిలో స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ వీటి వరకుమారు కాయుడుగారు తప్ప యింకెవ్వరూ వ్యతిరేకించలేదు.

ఈ రెండు కార్పొరేషన్లను ఏకంచెయ్యాలనే ఆలోచన యీనాటిదికాదు. 1956 త్రయత్నించి యిది. అయితే యిటీవలి కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్‌కు కలిగిన వ్యతిరేకత యీ ఆలోచన కాసనరూపం పొందులకు తొందరచేసి వుండవచ్చు. సికింద్రాబాదు పౌరులకు తగిన రక్షణ వుండగలదని ముఖ్యమంత్రి యిచ్చిన హామీ వారికి కొంత పంత్రప్తి కల్గింది వుంటుంది. బిల్లుకు వ్యతిరేకంగా సికింద్రాబాద్‌లో జరిగిన హర్తాళం ప్రజాభిప్రాయానికి పూర్తి ప్రతిబింబం కాదంటారు.

## రాజాజీ ఉపన్యాసంమీద సభాహక్కుల తీర్మానం

కంజీవరం రాజధాని చండీఘర్ వ్యాయవాదుల పంఘ పభాకేతంలో, స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ రాజగోపాలాచారి, కాంగ్రెస్ శాసనసభ్యులు ఏ బ్రతుకుదెరువు లేనివారని, వీరు ఏఫన్‌క్లాస్ మేజస్ట్రేట్ చేత సైతం శిక్షించడానికి అస్సలని చేసిన వ్యాఖ్యానాన్ని శ్రీపంగం శాసనసభా హక్కులకు భంగకరంగా వుందనీ ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు (కాంగ్రెసు) శ్రీ యస్. నీ. రెడ్డి, మీర్ అహ్మద్ అలీఖాన్, శ్రీ యస్. నరసింహారెడ్డి, శ్రీ కానప్పగారలు తెచ్చిన సభాహక్కుల తీర్మానంమీద, శాసనసభలో చర్చజరిగింది. దీనిమీద అనుకూల ప్రతికూల వాదనలు రెండూజరిగినవి. శ్రీ వి. వి. మహాంధ్ర రెడ్డిబోటి కొందరు యీ తీర్మానం విరమించుకుబడితే బాగుంటుందనీ, రాజాజీబోటి వ్యక్తిని గౌరవహీనంగా చూడడం మంచిదికాదని సలహాయిచ్చారు కాని, స్పీకర్ శ్రీ అయ్యదేవర కాశేశ్వరరావుగారు, హూలింగుయిస్తూ శ్రీ రాజగోపాలాచారి కాంగ్రెసు సభ్యులమీద ద్వేషం వెళ్లగ్రక్కారని, సభాహక్కులను భంగపరచినట్లు తాను భావిస్తున్నానని చెప్పారు. రాజాజీ ప్రకటనల్ని బూతులంకింద స్పీకర్ కాశేశ్వరరావు జమకట్టారు. ఈ తీర్మానంమీద వచ్చిన అన్ని తరణాల్నింటినీ త్రోసిపుచ్చుతూ, యీ తీర్మానాన్ని సభాహక్కుల కమిటీ పరిశీలనకు పంపారు.

## క్రొత్త కౌలుదారీ బిల్లు

క్రొత్త కౌలుదారీబిల్లు వుభయ శాసనసభలలో ప్రవేశపెట్టబడి, కొంత చర్చజరిగి, 32 మంది సభ్యులగల సెలక్టుకమిటీకి పంపబడింది.

కౌలురేటు, కౌలు కాలపరిమితి, తెలంగాణావట్టంవలె రక్షితకౌలుదార్లకు యేర్పాటు యీబిల్లులోని ముఖ్యాంశాలు.

సేటిసారిదల వసతివుండే భూములలో అయితే ఉండినపట్లలో కాల్వపంతం, ఊడ భూములలో అయితే అయిదవపంటు మక్తాగా నిర్ణయించబడింది.

కౌలు కాలపరిమితి ఆరేళ్లుగా నిర్ణయించబడింది. మళ్ళా చెల్లించనప్పుడు, భూమిని కౌలుదారు పాడుచేస్తున్నా, లేక కౌలుదారు భూమిని మరొకరికి కౌలుకివ్వడం – అటువంటి సందర్భాలలోతప్ప, ఆకేళ్ళకాలపరిమితిలో భూమినుండి తొలగించేవీలు లేదు. కౌలు కాలపరిమితి అయిపోయిన తర్వాత, వ్యక్తిసేద్యానికి భూస్వామి కౌలుదారునుండి భూమిని స్వాధీనంచేసుకోవచ్చు. వ్యక్తిసేద్యానికి కాకపోయినా, కాలపరిమితి అయిపోయినతర్వాత, అతను వద్దంటేతప్ప, అదేకుటుంబానికి మరలా ఆ రేట్లకు భూమిని కౌలుకివ్వవలసివుంటుంది. కౌలుదారుని మార్చటం వీలులేదు.

అయితే కౌలుకు తీసుకున్నవ్యక్తికి, కౌలుకు తీసుకున్న భూమిగాని, వ్యక్తిభూమిగాని కలిపి ఆంధ్రలో భూపరిమితుల చట్టాన్నవుపరించి నిర్ణయమైన గరిష్ట పరిమితికి మించరాదు.

1960 ఏప్రిల్ 1 లేదానిమందు వరుసగా ఆరు సంవత్సరాలు ఓ వ్యక్తి భూమిని కౌలుకుతీస్తున్న కమ్మంలో, అతనికి దానిమీద జీరాయితీహక్కు ఏర్పడుతుంది. వారిని రక్షితకౌలుదార్లంటారు. రక్షితకౌలుదార్లకు అలాంటి హక్కునుకల్గిస్తూ డిప్టీకలెక్టరు ఒక ప్రకటనచేస్తారు. ఇలా రక్షితకౌలుదారుగా ప్రకటించబడేవ్యక్తి, తాను పాండే భూమికి, మెట్టసిస్తు అయితే దానికి 15 రెట్లు, మాగాణి సిస్తుఅయితే 8 రెట్లు పరిహారంగా చెల్లించవలసి వుంటుంది. పెలక్టుకమిటీ స్పష్టంచేస్తేతప్ప ప్రాతిపూర్వకంగాని మౌఖికంగాగూడా చెల్లింపా లేదా అనే సందేహం కలగాలేదు. ఇందులో ఒక ముఖ్యమైన నిబంధన ఏమిటంటే, 1960 ఏప్రిల్ 1 లేదానిమందు వరుసగా ఆరేళ్లు కౌలుదారుగా వుండే వ్యక్తులకు సంబంధించే హక్కులు; కాలపరిమితితో నిమిత్తంలేకుండా, మూడు కుటుంబకమతాలకు మించి భూమివున్న రైతులకింది కౌలుదార్లకుగూడా పంక్తిమిస్తాయి. ఆయితే నిర్దిష్టకాలపరిమితిలోపల భూస్వామి కవభూమిని వ్యంక సేద్యానికైతే స్వాధీనం కేమంకోవచ్చు. భూస్వామి వ్యంక సేద్యానికి కవకిపడిన కాలపరిమితి లో ప ల భూమి స్వాధీనం కేమంకోకుండే, కొన్ని పరతులకు లోబడి, రక్షిత కౌలుదారుకు ఆ భూమి పై హక్కు ఏర్పడుతుంది. దేవాదాయ ధర్మాదాయభూములపై కౌలుదార్లకు యిలాంటి ఆరాయితీహక్కు వుండదు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక పంస్థల కౌలుకు తీసుకున్న భూములకు; వాణిజ్యపంస్థల తీసుకున్న భూములకు; ఫల పాయం యిచ్చుటకివ్వబడిన భూములకు; వాణిజ్యపంటల భూములకు యీ బిల్లు వర్తించదు.

బిల్లుమీద శాసనసభలో, శాసనమండలిలోనూడా కొంత చర్చజరిగింది. మక్తా రేటు పమంజపంగా వున్నదని కొందరంటే, యెక్కువని మరికొందరన్నారు. కొన్ని పరతులకు లోబడి, రక్షిత కౌలుదారుకు ఆ భూమి పై హక్కు ఏర్పడుతుంది. దేవాదాయ ధర్మాదాయభూములపై కౌలుదార్లకు యిలాంటి ఆరాయితీహక్కు వుండదు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక పంస్థల కౌలుకు తీసుకున్న భూములకు; వాణిజ్యపంస్థల తీసుకున్న భూములకు; ఫల పాయం యిచ్చుటకివ్వబడిన భూములకు; వాణిజ్యపంటల భూములకు యీ బిల్లు వర్తించదు.

బిల్లుమీద శాసనసభలో, శాసనమండలిలోనూడా కొంత చర్చజరిగింది. మక్తా రేటు పమంజపంగా వున్నదని కొందరంటే, యెక్కువని మరికొందరన్నారు. కొన్ని పరతులకు లోబడి, రక్షిత కౌలుదారుకు ఆ భూమి పై హక్కు ఏర్పడుతుంది. దేవాదాయ ధర్మాదాయభూములపై కౌలుదార్లకు యిలాంటి ఆరాయితీహక్కు వుండదు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక పంస్థల కౌలుకు తీసుకున్న భూములకు; వాణిజ్యపంస్థల తీసుకున్న భూములకు; ఫల పాయం యిచ్చుటకివ్వబడిన భూములకు; వాణిజ్యపంటల భూములకు యీ బిల్లు వర్తించదు.

బిల్లుమీద శాసనసభలో, శాసనమండలిలోనూడా కొంత చర్చజరిగింది. మక్తా రేటు పమంజపంగా వున్నదని కొందరంటే, యెక్కువని మరికొందరన్నారు. కొన్ని పరతులకు లోబడి, రక్షిత కౌలుదారుకు ఆ భూమి పై హక్కు ఏర్పడుతుంది. దేవాదాయ ధర్మాదాయభూములపై కౌలుదార్లకు యిలాంటి ఆరాయితీహక్కు వుండదు.


రాకెట్‌వలె నమ్మదగింది!

## కవిరాజ్ యస్. యస్. సేగారి

వేసవి అస్వస్థతలకు ప్రజానురంజకమైన ఔషధములు

**కుముదాసవ**

వరమూల ఉశీరమనకారి. మెదడుకు కేడి కలిగినప్పుడు పీర్వదేహోష్ణతాపములను కాంతి కరమును. రోగములవల్ల జీవాముతో కలిగే ఈర్ష్య, పణకులను పోగొట్టి, పహజమైన గాఢనిద్రను కలుగజేయును. కలతలనుపోగొట్టుటకు, నిమ్మర కలిగించేందుకు, కేలాది పర్పిజలచే వాడబడుచున్న ఔషధం.

**దశమూలారిష్ట**

వీర్యమును, పరాలశక్తిని వృద్ధిచేయుటలోను, తూపనికోల్లాపమును కలిగించుటలో అపమమైనది. మెదడు అలపటను, చీకాకుగుణములను, అమితశ్రమ వగైరాలను ఆశ్చర్యకరముగా తొలగించును. మిమ్మలను నవయౌవనులనుగా, ఎక్కువ ఉత్సాహవంతులనుగావుండునట్లు చేయును.

**కరవ్వారిష్ట**

మందిని అతిసారము, వాంతులతో గల అతిసారముగాని, అన్నిరకాల అతిసార వ్యాధులకు అమోఘమైన అత్యంతశక్తివంతమైనఔషధముగా, ప్రాచ్యఖండమెల్లెడలా ప్రఖ్యాతివహించినది. వ్యాధిని వెంటనే తగ్గించి; రోగికి విచిత్రముగా స్వస్థత చేయును. మీ కుటుంబ క్షేమానికోసం యెల్ల వేళల ఒకసీసా దగ్గర ఉంచుకోండి.

**సుల్ఫర్వణ చూర్ణము**

పైత్యహరిణి, జీర్ణకారియైన ఔషధము, భేదిమందుకూడ. పుల్లదనము, అజీర్తి, ప్రేగులలోని వాయువులను హరించును. ఆహారం జీర్ణమగుటకు, పహజంగా కాలపూర్తి అయ్యేందుకు తోడ్పడుతుంది. శ్రేష్ఠమైన ఆయుర్వేద ఔషధము.

కవిరాజ్ యస్. యస్. సేగారి సిద్ధమకరధ్వజము అందరూకొనండి. బుద్ధి మెదడు, పరాలపుష్టికి బలవర్ధక ఔషధము. నిస్సత్తువ, శరీరం కృశించిపోవుట, ఆయాసము, కంఠరాల బలహీనత, మూత్రాప్య వ్యాధులు అన్నిరకాల శారీరక మానసిక బలహీనతలను - అద్భుతాశ్చర్యముగా నెమ్మదిచేయును.

మీ వూరిలో కొనండి లేదా యీ క్రింది విలాసమునకు వ్రాయండి

**కవిరాజ్ యస్. యస్. సేన్ & కంపెనీ (ప్రై) లిమిటెడ**

18/1, 19, లోయర్ చిత్పూర్‌రోడ్డు - కలకత్తా-1.


Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170 Thipparajuvari Street, Nellore.